AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 222 | శనివారం 13, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



ఫైల్ ఫొటో

## వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా మారేపల్లి సుధీర్ కుమార్

పార్టీ నేతలతో చర్చించి ఖరారు చేసిన కెసిఆర్

# ధాన్యం కొనుగోళ్లు పక్కాగా సాగాలి

- ధరలు తగ్గించి, తరుగు పేరుతో మోసం చేస్తే చర్యలు
- రైతులను మోసం చేస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- మంచినీటి సరఫరాలో నియంత్రణ పాటించాలి
- ఎక్కడికక్కడ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి
- సాగర్ డెడ్ స్టోరేజ్ నుంచి నీటిని పంపింగ్ చేయండి
- సింగూరు జలాలను కూడా వినియోగించుకోవాలి
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

8లో





వివరాలు 2లో..

## కేసిఆర్‌తోనే పూలే, అంబేడ్కర్ ఆశయాల సాధన

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

దళిత, బహుజనల నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆచరణలో చేసి చూపెడుతున్నది కేవలం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రమే అని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.



## బీఆర్ఎస్‌ను ఖతం చేయాలనే కుట్ర..

వివరాలు 2లో..

రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఅర్ఎస్ ప్రభుత్వమే. మనం పదేళ్లు పాలించినం..వాళ్లు వచ్చి నాలుగు నెలలు కాలేదు. ప్రభుత్వ ంపై అప్పుడే వ్యతిరేకత పెరిగింది. కాంగ్రెస్ మీద కోపంతో బీజేపీకి ఓటేస్తే పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అయితదని మాజీ మంత్రి హరీశ్ రావ హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికలపై శుక్రవారం కొండ భూదేవి గార్డెన్‌లో సిద్దిపేట పట్టణ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.




## పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఏవీ

వివరాలు 2లో..


జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

## భాజపాకి ఓటు అడిగే హక్కు లేదు



ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారు
చేనేతలకు కేంద్ర ప్రభుత్వం మొండిచేయి
14న దీక్షకు దిగనున్న మంత్రి పొన్నం

రాష్ట్రంలో భాజపాకి ఓటు అడిగే హక్కు లేదని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రానికి ఆ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. ఒక్క జాతీయ ప్రాజెక్టు అయినా ఇచ్చిందా అని నిలదీశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భాజపాను వ్యతిరేకిస్తే.. ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు.



వివరాలు 2లో..

అధికార కాంగ్రెస్ పార్టీ అభద్రతా భావంలో ఉందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై ప్రజల నుంచి వ్యతిరేకత పెరుగుతోం దన్నారు. కరువు, నీళ్ల అందక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. సానుభూతి కోసం తనపై కుట్రలు జరుగురున్నాయని.. రేవంత్ రెడ్డి కొత్త నినాదం ఎత్తుకున్నారని మండిపడ్డారు.

## అభద్రతా భావంలో అధికార కాంగ్రెస్

ఇచ్చిన హామీలపై ప్రజల్లో వ్యతిరేకత
బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు

వివరాలు 2లో..




## ఢిల్లీలో రాష్ట్రపతి పాలనకు కుట్ర

ఢిల్లీ మంత్రి ఆతిశీ ఆందోళన

వివరాలు 2లో..

## కవితకు మరోమారు చుక్కెదురు



సిబిఐ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ పిటిషన్
తిరస్కరించిన రౌజ్ అవెన్యూ కోర్టు

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి చుక్కెదురైంది. సీబీఐ తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు తోసిపుచ్చింది. సీబీఐ తనను ప్రశ్నించడాన్ని సవాలు చేసిన పిటిషన్‌ను కూడా కోర్ట్ కొట్టివేసింది. ఇక సీబీఐ కస్టడీకి అప్పగించడానికి సంబంధించిన పిటిషన్‌పై తీర్పును కోర్ట్ రిజర్వ్ చేసింది. కాగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ప్రశ్నించేందుకు కవితను కస్టడీకి ఇవ్వాలని సీబీఐ తరపు న్యాయవాదులు వాదించారు.

# కేసీఆర్‌తోనే పూలే, అంబేద్కర్ ఆశయాల సాధన

**రంగారెడ్డి : అక్షిత ప్రతినిధి :**

దళిత, బహుజనల నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆచరణలో చేసి చూపెడుతున్నది కేవలం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రమే అని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. విద్యతోనే వికాసం వస్తుంది. వికాసం నుంచి ప్రగతి వస్తుంది. ప్రగతి నుంచి సమాజంలో సమానత్వం వస్తుందని పూలే చెప్పారు. ఆ విధంగా అంబేద్కర్, పూలే మాటలను ఆచరణలో అమలు చేసింది కేసీఆర్ అని ఘంటా పథంగా చెప్పొచ్చు. 1008 గురుకుల పాఠశాలలను కేసీఆర్ స్థాపించారు. గురుకులాల్లో ఆరున్నర లక్షల మంది విద్యార్థులకు లక్షా 20 వేల చొప్పున ఖర్చు పెట్టి చదివించారు. ప్రపంచంతో పోటీ పడే పౌరులుగా గురుకుల విద్యార్థులను తీర్చిదిద్దారు. విద్య మాత్రమే కాదు.. బీసీల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశారు. రూ. 11 వేల కోట్లతో గొర్రెల పెంపకం అమలు చేశారు. మత్స్యకారులకు రూ. 30 వేల కోట్లతో మత్స్య సంపద సృష్టించారు. నేతన్నకు చేయూత, చేనేత మిత్ర లాంటి మంచి కార్యక్రమాలు తీసుకొచ్చారు. చేతి వృత్తులకు, కులవృత్తులకు కేసీఆర్ అండగా నిలబడ్డారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కంటే ఎక్కువ బీసీలకు బీఆర్ఎస్ టికెట్లు ఇచ్చింది. మొత్తం 17 పార్లమెంట్ స్థానాల్లో ఐదు సీట్లు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించగా, మిగతా 12 సీట్లలో 6 సీట్లు బీసీలకు కేటాయించారు. ఇలా 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించడం కేసీఆర్ వల్లే సాధ్యమైంది. పూలే జయంతి రాగానే దండేసి దండం పెట్టుడు వేరు. కానీ ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా చేతల్లో చేసి చూపించిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ స్పష్టం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కేసీఆర్ ఆచరణలో పెట్టారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు, దళిత బంధు అమలు చేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పేరిట ఒక్కొక్క దళిత విద్యార్థికి రూ. 20 లక్షలు ఇచ్చి విదేశాల్లో చదువుకునేందుకు అండగా నిలబడ్డారు. ఈ దేశంలో దళితులకు ఇలా ఇంత వరకు ఎవరూ చేయలేదు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం ఇస్తున్నారు కేసీఆర్. మనందరం కలిసికట్టుగా క్యామ ల్లేష్‌ను గెలిపిద్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్‌ను ఖతం చేయాలనే కుట్ర..

## మాజీ మంత్రి హరీశ్ రావు

**సిద్దిపేట,అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఅర్ఎస్ ప్రభుత్వమే. మనం పదేళ్లు పాలించినం..వాళ్లు వచ్చి నాలుగు నెలలు కాలేదు. ప్రభుత్వ ంపై అప్పుడే వ్యతిరేకత పెరిగింది. కాంగ్రెస్ మీద కోపంతో బీజేపీకి ఓటేస్తే పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అయితదని మాజీ మంత్రి హరీశ్ రావ హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికలపై శుక్రవారం కొండ భూదేవి గార్డెన్‌లో సిద్దిపేట పట్టణ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరీశ్ రావు పాల్గొని మాట్లాడారు. సిద్దిపేటలో సగం కట్టిన వెటర్నరీ కాలేజీని రద్దు చేసి సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్‌కు తరలించుకు పోయా డని ఆరోపించారు.వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అని గంభీర ఉపన్యాసాలు ఇచ్చారు. ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. రేవంత్ రెడ్డి దగ్గర సరుకు లేదు, పని లేదని విమర్శించారు. బీజేపీ పేదలకు, తెలంగాణకు వ్యతిరేక పార్టీ.

### బీఆర్ఎస్‌ను ఖతం చేయాలనే కుట్ర..

సిలేరును లాక్కుని మనకు అన్యాయం చేసిన పార్టీ అని గుర్తు చేశారు. పదేళ్లలో బీజేపీ చేసిన ఒక్క మంచి పని ఉందా? అని సూటిగా ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని రేవంత్ రెడ్డి బురదజచ ల్లిండ్లు.. ఇప్పుడు మోదీని బడేమియా అంటుంటున్నడని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై తెలంగా ణలో బీఅర్ఎస్ లేకుండా చేయాలనే కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీని ఓడించే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని ముస్లిం సోదరులు గుర్తించాలి. ఇచ్చిన హామీలు తప్పిన కాంగ్రెస్ మెడలు వంచాలంటే ఎంపీ ఎన్నికల్లో బీఅర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు.

# పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఏవీ

## సిఎం ఆదేశించినా కేవలం 30 రూపాయల పెంపు

## జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్. అక్షిత ప్రతినిధి :**

పండించిన పంటకు గిట్టుబాట ధర రాకపోవడంతో దురదృష్టకరమని జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సీఎం ఆదేశించినా క్వింటాల్‌కు రూ.30 మాత్రమే పెంచారని విమర్శించారు. ఒకటింటికి ప్రకటించాల్సిన ధరను ఐదింటికి ప్రకటించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులకు అన్యాయం జరిగిందని అధికారులు ఒప్పుకున్నారని చెప్పారు. వడ్లలో తేమ శాతంతో సంబంధం లేకుండా తక్కవ ధర ఇచ్చారని తెలిపారు. తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలు గంద్ర వెంకట రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డితో కలిసి మీడి యాతో మాట్లాడారు. జనగామలో 193 కొనుగోలు కేంద్రాలు పెట్టారని, అందులో ఒక్కటి కూడా సరిగా పనిచేయడం లేదన్నారు. ప్రభుత్వం కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ధాన్యం క్వింటాకు రూ.2500లకు కొంటామని రేవంత్ రెడ్డి చెప్పారని, రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. కనీస మద్దతు ధరకంటే రూ.700 తక్కువకు వడ్లు కొంటున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలను మంత్రులు కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రైతుబంధు ఇస్తామని మంత్రులు అంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులకు నమ్మకం పోయిందని చెప్పారు. రైతుబంధు, రుణమాఫీ ఇవ్వలేదు కాబట్టే రైతులు ప్రభుత్వాన్ని విశ్వసించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కనీస మద్దతు ధరకు ధాన్యం మొత్తం కొనాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని, ధాన్యం క్వింటాకు రూ.2200 చెల్లించాలని, రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు.బీఆర్ఎస్ హయాంలో ప్రతి గింజా కొన్నామని, మద్దతు ధర ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్థత వల్ల వేల ఎకరాల్లో పంట పొలాలు ఎండిపోయాయని విమర్శించారు. పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులకు నష్టం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.

# అభద్రతా భావంలో అధికార కాంగ్రెస్

## ఇచ్చిన హామీలపై ప్రజల్లో వ్యతిరేకత

## బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అధికార కాంగ్రెస్ పార్టీ అభద్రతా భావంలో ఉందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై ప్రజల నుంచి వ్యతిరేకత పెరుగుతోందన్నారు. కరువు, నీళ్లు అందక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. సానుభూతి కోసం తనపై కుట్రలు జరుగురున్నాయని.. రేవంత్ రెడ్డి కొత్త నినాదం ఎత్తుకున్నారని మండిపడ్డారు. మజ్లిస్‌ను గెలిపించమని రేవంత్ రెడ్డి చెప్పారని కాంగ్రెస్ నాయకులే బాహాటంగా చెబుతున్నారన్నారు. మజ్లీస్‌కు సపోర్ట్ చెయ్యడం హనుమంతరావు లాంటి వ్యక్తులకు ఇష్టం లేదన్నారు. సొంత నేతల వలనే కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందంటూ వ్యాఖ్యలు చేశారు. అవినీతి పార్టీలకు కొమ్ము కాసే వ్యక్తులు జైళ్లలో ఉన్నారన్నారు. హామీల విషయంలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు. అబద్దాలకు కాంగ్రెస్, అహంకారనికి బీఆర్ఎస్‌లు మారుపేరు అంటూ విమర్శలు గుప్పించారు. తనపై, తన ప్రభుత్వంపై కుట్ర జరుగుతుందని ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని కాంగ్రెస్ రిఫరెండంగా ప్రకటిస్తారా..! అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు.

# భాజపాకి ఓటు అడిగే హక్కు లేదు

## ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారు

## చేనేతలకు కేంద్ర ప్రభుత్వం మొండిచేయి

## 14న దీక్షకు దిగనున్న మంత్రి పొన్నం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో భాజపాకి ఓటు అడిగే హక్కు లేదని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రానికి ఆ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. ఒక్క జాతీయ ప్రాజెక్టు అయినా ఇచ్చిందా అని నిలదీశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భాజపాను వ్యతిరేకిస్తే.. ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారని మండ పడ్డారు. చేనేతలకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అన్యాయం చేసిందని, తెలంగాణ అమరవీరులను అవమానించిందని విమర్శించారు. భాజపా, భారాస కలిసి కాంగ్రెస్‌ను దెబ్బతీసే ందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని పునరుద్ఘాటించారు. ఇదిలావుంటే మంత్రి పొన్నం ప్రభాకర్ దీక్షకు పూనుకున్నారు. ఏప్రిల్ 14న దీక్ష చేపట్టాలని నిర్ణయించారు. బీజేపీ, బీఆర్ఎస్ వైఫల్యాలపై పొన్నం దీక్ష చేయాలని నిర్ణయించారు. కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయంలో దీక్షకు దిగనున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూం ఇచ్చిన వాళ్ళనే బీఆర్ఎస్ ఓట్లు అడగాలని అన్నారు. 'మాకు ఒక్క వేలు చూపిస్తే.. మేం నాలుగు వేళ్ళు చూపెడుతాం' అని అన్నారు. పదేండ్లు మంత్రిగా ఉన్న హరీష్ రావు బుద్ధి ఉండే మాట్లాడుతున్నాడా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడడంపై మోదీ అవహేళన చేశారని.. తెలంగాణ అమరులను ప్రధాని తెలంగాణలో ఓట్లు అడగడానికి మోదీకి ఏం హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. 'తెలంగాణకు బీజేపీ చేసిందేంటి? కొత్త రాష్ట్రానికి పదేండ్లలో బీజేపీ ఇచ్చిందేంటి? దేశాన్ని అదాని, అంబానీకి అమ్మడం తప్పా మోదీ ఏం చేశారు? బీజేపీని వ్యతిరేకిస్తే ఈడీ, సీబీఐలతో ఇబ్బంది పెడుతున్నారు. రాముడి ఫోటో పక్కన మోదీ ఫోటో ఎలా పెడుతారు. అభివృద్ధి ఏం చేశారని అడిగితే అది పక్కన పెట్టి గాలి కబుర్లు, సొల్లు కబుర్లు చెబుతున్నారు' అంటూ విరుచుకుపడ్డారు. రాముడిని రాజకీయాల కోసం వాడుకోవడం తప్పన్నారు. సికింద్రాబాద్‌కు తెలంగాణ బీజేపీ అధినేత కిషన్ రెడ్డి ఏం చేశారని నిలదీశారు. చేనేత కార్మికులకు బీజేపీ అన్యాయం చేసిందని అన్నారు.ప్రకృతి వైపరీత్యాలకు నార్త్ ఇండియాలో ఎలా ఆదుకుంటున్నారో సౌత్ ఇండియాలో కూడా అలాగే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 'మిషన్ కాకతీయ నీళ్ళు మొత్తం ఎటు పోయాయి? మేం తాగినమా, మీరు తాగారా?' అంటూ ప్రశ్నలు సంధించారు. గుర్తింపు కోసమే కొందరు బీజేపీ నాయకులు కాంగ్రెస్ మంత్రులపై ఆరోపణలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కవితకు మరోమారు చుక్కెదురు

## సిబిఐ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ పిటిషన్

## తిరస్కరించిన రౌజ్ అవెన్యూ కోర్టు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి చుక్కెదురైంది. సీబీఐ తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు తోసిపుచ్చింది. సీబీఐ తనను ప్రశ్నించడాన్ని సవాలు చేసిన పిటిషన్‌ను కూడా కోర్ట్ కొట్టివేసింది. ఇక సీబీఐ కస్టడీకి అప్పగించడానికి సంబంధించిన పిటిషన్‌పై తీర్పును కోర్ట్ రిజర్వ్ చేసింది. కాగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ప్రశ్నించేందుకు కవితను కస్టడీకి ఇవ్వాలని సీబీఐ తరపు న్యాయవాదులు వాదించారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత పాత్రకు సంబంధించిన కీలక విషయాలను సీబీఐ బహిర్గతం చేసింది. కవితే రూ. 100 కోట్లు చెల్లించినట్లు సీబీఐ కస్టడీ రిపోర్ట్‌లో తెలిపింది. కవిత జాగృతి సంస్థకు శరత్ చంద్రారెడ్డి రూ.80 లక్షల ముడుపులు చెల్లించినట్లు పేర్కొంది. డబ్బుల కోసం శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించారని పేర్కొంది. ల్యాండ్ డీల్ చేసుకోకపోతే తెలంగాణలో బిజినెస్ ఎలా చేస్తావో చూస్తానని శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించినట్లు కస్టడీ రిపోర్ట్‌లో సీబీఐ అధికారులు పేర్కొన్నారు. అసలు భూమే లేకుండా వ్యవసాయ భూమి కొనుగోలు చేసినట్లు అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించారంది. ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలన్న పిటిషన్ పై వాదనలు విన్న కోర్టు కాసేపట్లో తీర్పు వెల్లడించనుంది. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను విచారించేందుకు సీబీఐకి అనుమతి ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ ఆమె తరపు లాయర్ విక్రమ్ చౌదరి ఈ నెల 6న కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ విచారణపై స్టేటస్ కో ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. సీబీఐ తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విచారణ జరిపిన కోర్టు పిటిషన్ ను కొట్టేసింది.

# సెల్‌ఫోన్ గొడవలు

## మనస్తాపంతో యువతి ఆత్మహత్య

## తండ్రిని హత్యచేసిన తనయుడు

**మంచిర్యాల, అక్షిత ప్రతినిధి :**

సెల్‌ఫోన్ గొడవులు ఇద్దరి ప్రాణాలు బలిగొన్నాయి. సెల్‌ఫోన్ రిపేరు చేయించలేదని ఓ యువతి ఆత్మహత్య చేసుకోగా, సెల్‌ఫోన్ గొడవలో ఓ యువకుడు తండ్రినే హతమార్చాడు. ఈ రెండు విషాద ఘటనలు మంచిర్యాల జిల్లాలోనే జరగడం విశేషం. ఇక వివరాల్లోకి వెళితే ..సెల్‌ఫోన్ బాగు చేయించలేదని మనస్తాపంతో ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదకర సంఘటన మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన ప్యాగ సారక్క, స్వామి దంపతులకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. అయితే కూతురు సాయిసుమా(19) సెల్ ఫోన్ బాగు చేయించమని తల్లిదండ్రులను అడిగింది. దీంతో తరచూ సెల్‌ఫోన్ పాడు చేస్తున్నావని తల్లి మందలించింది. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు బాగాలేవని, కొద్ది రోజుల తర్వాత బాగు చేయిస్తామని చెప్పింది. అన్న అడిగితే బాగు చేయిస్తారు కానీ తాను అడిగితే మాత్రం ఏమీ చెయ్యరు అంటూ సాయిషుమా మనస్తాపానికి గురైంది. తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లిన తర్వాత ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాయిసుమా మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. ఇదిలావుంటే మంచిర్యాలజిల్లాలో దారుణం చోటు చేసుకుంది. సెల్‌ఫోన్ గొడవ ఓ నిండు ప్రాణాన్ని బలి తీతీసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని రామకృష్ణాపూర్‌కు చెందిన సింగరేణి విశ్రాంత కార్మికుడు రాయమల్లుకు(62) రాకేష్ అనే కుమారుడు ఉన్నాడు. సెల్‌ఫోన్ విషయంలో తండ్రి, కొడుకుల మధ్య ఘర్షణ నెలకొంది.దీంతో ఆవేశానికి గురైన రాకేష్ తండ్రి రాయమల్లు తలపై రోకలిబండతో కొట్టి హతమార్చాడు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

# భద్రాచలంలో శ్రీరామ నవమి ఏర్పాట్లు

## ఆన్‌లైన్‌లో రూమ్స్ బుకింగ్ షురూ

**భద్రాచలం, అక్షిత ప్రతినిధి :**



ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే రాములోరి బ్రహ్మోత్సవాలు మళ్లీ మొదలయ్యాయి. భద్రాచలంలోని రాములోరి ఆలయంలో శ్రీరామనవమి తిరు కల్యాణ బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 9 నుంచి ప్రారంభమయ్యాయి. ఇవి ఏప్రిల్ 23 వరకు కొనసాగనున్నాయి. ఈ క్రమంలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగే శ్రీరామనవమి, మహా పట్టాభిషేక ఉత్సవాలకు హాజరయ్యే భక్తులు ఆన్‌లైన్ )లో కూడా గదులు బుక్ చేసుకోవచ్చునిఅధికారులు ప్రకటించారు. ఈ క్రమంలోనే ఏప్రిల్ 17న శ్రీరామనవమివేడుక జరగనుంది. ఈ నేపథ్యంలో లక్షలాది మంది భక్తులు ఈ వేడుకల కోసం తరలిరానున్నాయి. ఇప్పటికే భక్తుల కోసం చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. దీంతోపాటు ఆలయ పరిసరాలలో తాగు నీరు సహా భక్తుల కోసం గదులనుకూడా సిద్ధం చేశారు.భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగే శ్రీరామనవమి, మహా పట్టాభిషేక ఉత్సవాలకు హాజరయ్యే భక్తులు ఆన్‌లైన్‌లో కూడా గదులు బుక్ చేసుకోవచ్చని అధికారులు ప్రకటించారు. . ఏప్రిల్ 17, 18 తేదీలలో ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశామని అక్కడి అధికారులు స్పష్టం చేశారు. అయితే ఆయా తేదీలలో రూమ్స్ కోసం ముందుగానే బుక్ చేసుకుంటే సులభంగా దొరికే అవకాశం ఉంటుంది.

# వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మారేపల్లి సుధీర్ కుమార్

## పార్టీ నేతలతో చర్చించి ఖరారు చేసిన కెసిఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో డీలా పడిన బీఆర్ఎస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఎంపీ అభ్యర్థుల ఎంపిక విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో అధిక సంఖ్యలో సీట్లు గెలుచుకుని పునర్ వైభవాన్ని చాటుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఎన్నో రోజులుగా నాన్చుతున్న వరంగల్ ఎంపీ అభ్యర్థి విషయంలో పార్టీ కీలక నిర్ణయం వెల్లడించింది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుంచి పార్టీ అభ్యర్థిగా డాక్టర్. మారేపల్లి సుధీర్ కుమార్ ను నియమిస్తున్నట్లు బీఆర్ఎస్ అధినేత కేసీఅర్ ప్రకటించారు. హన్మకొండ జిల్లా మాదిగ సామాజికవర్గానికి చెందిన డాక్టర్ సుధీర్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ ఛైర్మన్ గా కొనసాగుతున్నారు. 2001 నుంచి తెలంగాణ ఉద్యమకారుడిగా పార్టీకి విధేయుడిగా అధినేత తో కలిసి పని చేస్తున్న సుధీర్ కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు పార్టీ నేతలతో చర్చించిన అనంతరం సుధీర్ కుమార్ అభ్యర్థిత్వాన్ని కేసీఆర్ ఖరారు చేశారు. కాగా.. బీఆర్ఎస్ అభ్యర్థిగా తొలుత కడియం కావ్య పేరును అధిష్ఠానం ఖరారు చేసినా అనూహ్యంగా ఆమె బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగారు. దీంతో వరంగల్ ఓటర్లలో గట్టి పట్టున్న నేతను బరిలో దించాలని ఆ పార్టీ యోచిస్తోంది.

# ఢిల్లీలో రాష్ట్రపతి పాలనకు కుట్ర

## ఢిల్లీ మంత్రి ఆతిశీ ఆందోళన

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఆప్ నేతలు మరోసారి సంచలన ఆరోపణలకు తెరతీశారు. రానున్న రోజుల్లో దేశ రాజధానిలో రాష్ట్రపతి పాలన విధించేందుకు భాజపా యత్నిస్తోందని వ్యాఖ్యానించారు. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసిందని ఢిల్లీ మంత్రి ఆతిశీ ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేజ్రీవాల్‌ను తప్పుడు కేసులో అరెస్టు చేశారు. ఎందుకంటే ఢిల్లీలో ఎన్నికైన ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కుట్ర జరుగుతోంది. గతంలోని అనుభవాలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. పలు విభాగాల్లో ఖాళీలు ఉన్నప్పటికీ.. అధికారులను కేటాయించడం లేదు. ఎన్నికల తేదీలు ప్రకటించిన నాటి నుంచి అధికారులు సమావేశాలకు హాజరుకావడం మానేశారు. ఈ కుట్రలో భాగంగానే సీఎం వ్యక్తిగత కార్యదర్శి(పీఎస్)ని పదవి నుంచి తొలగించారని ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ఆరోపణలను భాజపా తిప్పికొట్టింది. 'ఆ పార్టీ ప్రతిరోజు కొన్ని అందమైన కథల్ని వండి వార్చుతుంది' అని ఎద్దేవా చేసింది. ఇదిలా ఉంటే.. మద్యం విధానానికి సంబంధించిన కేసులో అరెస్టయి జైల్లో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అవినీతి ఆరోపణలు చేస్తూ ఒక మంత్రి రాజీనామా చేయగా.. సీఎం పీఎస్ వైభవ్ కుమార్‌ను విధుల నుంచి తొలగించారు. అతడి నియామక ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ఢిల్లీ ప్రభుత్వ విజిలెన్స్ విభాగం ప్రకటించింది.

# మద్యంమత్తులో విద్యుత్ టవర్ ఎక్కి హల్‌చల్

**సంగారెడ్డి,అక్షిత ప్రతినిధి :**

సంగారెడ్డిజిల్లా పటాన్‌చెరులో మద్యం మత్తులో విద్యుత్ టవర్ ఎక్కి ఓ వ్యక్తి హల్‌చల్ చేశాడు. వివరాల్లోకి వెళ్తే..బండ్లగూడకు చెందిన ఖదీర్ బైకు చోరీకి గురైందని గురువారం రాత్రి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్‌లో కిటికీకి తలబాదుకున్నాడు. పోలీసులు అతడిని సముదాయించి దవాఖానకు తీసుకెళ్లారు. అయితే హాస్పిటల్ నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో విద్యుత్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. కుటుంబ సభ్యులు నచ్చజెప్పడంతో కిందకు దిగాడు.

# నాడు కన్నబిడ్డలను హతమార్చి.. నేడు ఉరేసుకుని దంపతుల ఆత్మహత్య

**మహబూబాబాద్,అక్షిత ప్రతినిధి :**

గత నెలలో తమ కుమార్తెలను హతమార్చిన తల్లిదండ్రులు ఉరి వేసుకుని ఆత్మహత్యకుపాల్పడ్డారు. ఈ ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని అంకన్నగూడేనికి చెందిన పి.అనిల్(26), దేవి (22).. గ్రామానికి సమీపంలోని అడవిలో ఉరి వేసుకున్నారు. స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. గత నెల 10న తమ కుమార్తెలు లోహిత (2), జస్విత(1)కు పాలలో విషం కలిపి హత్య చేశారని వారిపై ఆరోపణలు ఉన్నాయి. దీంతో అప్పటి నుంచి పరారీలో ఉన్నారు. పోలీసులు వీరిద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం అంకన్న గూడెం సమీపంలోని అడవిలో వీరిద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి.

# చేవెళ్ల గడ్డపై కాషాయ జెండా ఎగురవేద్దాం....

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం రోజు ఆల్విన్ కాలనీ డివిజన్, ఆల్విన్ కాలనీ ఫేజ్ 2 , జలకన్య హోటల్, లాస్ట్ బస్ స్టాప్, ఎల్లమ్మ బండ చౌరస్తా లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి సోదరిమణి అనిత రెడ్డి, కన్వీనర్ రాఘవేంద్రరావు , కార్యవర్గ సభ్యులు రవీందర్రావు, నరేష్, రామరాజు, మణి భూషణ్ , కేశవరావు ,నరేందర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, నర్సింగ్ యాదవ్, నరసింహా చారి, వెంకటస్వామి రెడ్డి, యాదవ రెడ్డి , స్రవంతి, రఘు , జ్యోతి మొదలగు వారి సమక్షంలో పాదయాత్ర నిర్వహించి మన దేశ ప్రధాని, నవ భారత నిర్మాత, బడుగు ,బలహీన వర్గాల హితం కోరే నేత నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్తూ రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో సౌమ్యుడు ,ఉత్తముడు, బహుముఖ ప్రజ్ఞాశాలి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించవలసిందిగా వారు ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ మనం గడచిన పదేళ్లలో ఎంతో అభివృద్ధి సాదించామన్నారు, మోదీ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న గొప్ప వ్యక్తి దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో మహా నాయకుడు అని కొనియాడారు, మన అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కూడా అవే లక్షణాలు ఉన్న వ్యక్తి అని, చేవెళ్ల ప్రజల కోసం గతంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, రేపు రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే మన చేవెళ్ల పార్లమెంట్ పరిధి లోని అన్ని నియోజవర్గాల్లోనూ అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తాయన్నారు, ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా డివిజన్ పదాధికారులు, మహిళా మోర్చా యువమోర్చా మొదలగు వారు పాల్గొన్నారు.

## వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గా రాజయ్యకు దక్కే ఛాన్స్



వరంగల్ ఎంపీ అభ్యర్థిగా స్టేషన్ ఘన్ పూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్యను బరిలోకి దింపేందుకు బీఆర్ ఎస్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కడియం కావ్య అనూహ్యంగా ఎన్నికల్లో పోటీకి నిరాకరించి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో మాట్లాడి వివరాలు సేకరించిన ఆ పార్టీ అధిష్టానం డాక్టర్ తాటికొండ రాజయ్య అయితేనే ప్రత్యర్థులకు గట్టిపోటీ ఇస్తాడని భావించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యకు రాజయ్యే సరైన ప్రత్యర్థి అవుతారని, కడియం టార్గెట్ గా భావించి టికెట్ ఖరారు చేశారని, కొద్ది సేపట్లో ప్రకటన వెలువరించే అవకాశం ఉందని సమాచారం.ఆ సామజిక వర్గం ఓటర్లు ఎక్కువగా అన్న వరంగల్ పార్లమెంటు స్థానానికి మిగితా అభ్యర్థులతో పోల్చితే రాజయ్యకు గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధిష్టానం భావిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## ఖమ్మంలో మసీదులు వద్ద నామ ప్రచారం



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు మైనార్టీ నాయకులతో కలిసి ఖమ్మం నగరంలోని శుక్రవారపుపేట బీకే బజార్ లోని మసీదుల వద్ద శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్దించారు.పార్లమెంట్ ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపించాలని పార్లమెంట్ లో ముస్లిం ల సమస్యలపై మరింతగా గళం విప్పుతానని ఈ సందర్భంగా అన్నారు.ఈ సారి కూడా మీరే రావాలి మీరే కావాలని మీకే ఓటు వేసి గెలిపించు కుంటామని ముస్లిం మైనారిటీ సోదరులు స్పష్టం చేశారు. నామ ప్రతి ఒక్క ముస్లిం సోదరుడిని ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మైనార్టీ నాయకులు తాజుద్దీన్ ఫిరోజ్ ఫారూఖ్ హుస్సేన్ ఇజాద్,తౌశిఫ్ అప్సర్ బాబీ మసీదు ఇమామ్ రెహ్మాన్ పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ నామ సేవా సమితి నుంచి రాజేష్ చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపిని ఓడించండి వామపక్ష లౌకిక శక్తులను గెలిపించండి




**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉర్సు గుట్ట సిపిఎం ఆఫీసులో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రత్నమాల అధ్యక్షతన నిర్వహించిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.రాష్ట్రాలలో ఎన్నికైన ప్రాంతీయ పార్టీలను విచ్ఛిన్నం చేసే విధంగా ప్రయత్నాలు చేసి ఆ రాష్ట్రాలలో అధికారానికి రావడానికి బిజెపి కుట్రలు చేసిందన్నారు. ఆవు పేరు మీద గోమాంసం పేరుమీద మూక దాడులు విపరీతంగా బిజెపి పాలనలో పెరిగాయని దానికి అక్కలాక్ నిదర్శనం అన్నారు. ప్రశ్నించిన మేధావులని గొంతు నొక్కుతూ దబోల్కర్ పన్సారే గౌరీ లంకేష్ మొదలగు వారిని బిజెపి అనుబంధ సంఘాలు హత్య చేయించాయని అన్నారు. మహిళల మీద విపరీతంగా అఘాయిత్యాలు హత్యలు పెరిగిపోయాయని తెలిపారు. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలుగా ఉండఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రంగయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు ,ముక్కెర రామస్వామి ,భూక్య సమ్మయ్య, ఈసంపల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి జిల్లా కమిటీ సభ్యులు ప్రజాసంఘాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం నిల్వలను మరాడించి బియ్యంని భారత ఆహార సంస్థ ఎఫ్సీఐకి తరలించాలి

### -అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

నిర్దేశిత గడువులోగా రైతుల నుంచి సేకరించిన ఖరీఫ్ ధాన్యం నిల్వలను మరాడించి బియ్యంని భారత ఆహార సంస్థ ఎఫ్సీఐకి తరలించాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం మంగళ గూడెం గ్రామం సత్య నారాయణ సిల్కీ రైస్ మిల్ కూసుమంచి మండలం దక్షిణామూర్తి రైస్ మిల్లు నేలకొండపల్లి మండలం సహస్ర ట్రేడర్స్ ముదిగొండ మండలం శ్రీ సత్య సాయి రైస్ మిల్ లను అదనపు కలెక్టర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మిల్లు యజమానులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ధాన్యము మరాదిమ్మిచి బియ్యం ను భారత ఆహార సంస్థకు చేరే విధంగా మిల్లర్లు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించని మీల్లులపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. మిల్లుల యాజమాన్యం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు.

## జీవన సంధ్య వృద్ధాశ్రమంను సందర్శించిన పరికపల్లి శ్రీను

-తల్లిదండ్రుల రుణం ఏమిచ్చినా తీర్చుకోలేం

-ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నేత







**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలో జీవన సంధ్య వృద్ధాశ్రమంను సందర్శించి పలువురిని పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మ జన్మల బంధం తల్లిదండ్రుల బంధం తల్లిదండ్రులు నవ మాసాలు మోసి జన్మనిచ్చి పోషించిన తల్లిదండ్రుల రుణము ఏమిచ్చినా తీర్చుకోలేం ఏప్పటికీ మర్చిపోలేం అలాంటి తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కన్న కొడుకులు కూతుర్లు జన్మనిచ్చిన తల్లిదండ్రులను పట్టించుకోకుండా వృద్ధాశ్రమంలో వదిలేసి వెళుతున్న కసాయి కొడుకులు కూతుర్లు అని బాధపడుతూ కంటతడి పెట్టుకున్నారు. ఆశ్రమంలో ఉంటున్న కోదుమూరు నాగ వెంకటేశ్వరావు ని పలువురిని పరామర్శించి వారికి మనోధైర్యాన్నిచ్చి అండగా ఉంటామని హామీనిస్తూ పండ్లు ఆర్థిక సహాయం అందజేశారు.

## సిపియం అభ్యర్థి జహాంగిర్ గెలుపుకై ఇస్కిళ్ళలో ఇంటింటి ప్రచారం



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

నిజాయితీగా ప్రజలకు సేవ చేసే సిపియం అభ్యర్థి యండి జహాంగిర్ కు ఓట్లు వేసి గెలిపించాలని సిపియం మండల కమిటి సభ్యుడు గన్నెబోయిన విజయ భాస్కర్,వ్య.కా.స మండల అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్ అన్నారు. ఇస్కిళ్ళ గ్రామంలో సిపియం ఆద్వర్యంలో పార్లమెంటు అభ్యర్థి యండి జహాంగిర్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్బంగా మాట్లాడుతూ చిన్న నాటి నుండి ప్రజా పోరాటాలే ఎజండాగా తీసుకుని ఈ ప్రాంతంలో అనేక ప్రజా ఉద్యమాలకు సారధ్యం వహించి తన జీవితం పేదలకు అంకితమిచ్చిన జహాంగిర్ ను ఆదరించాలన్నారు. డబ్బు సంచులతో కార్పోరేటు,వ్యాపారులు ఎన్నికల్లో గెలవడం కోసం బిజెపి,కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల రూపంలో వస్తున్నారన్నారు. అభ్యర్థుల్లో నికార్సుగా ప్రజా సేవ చెస్తున్న వ్యక్తి జహాంగిర్ ను పార్లమెంటుకు పంపి ప్రజా వాణిని వినిపించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా అధిక సంఖ్యలో ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపియం గ్రామ శాఖ నాయకులు ఎళ్ళ అనుగ్రారెడ్డి,వల్లమల్ల నర్సింహ్మ,బుట్టి యాదయ్య, పోచబోయిన నర్సింహ్మ,చంద్రమౌళి,చెన్నబోయిన సత్యం,మహేష్, భరత్,జంగులు,సైదులు,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం బలపరుస్తూ బిజెపి లో భారీగా చేరికలు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

కాజీపేట బాబుజి నగర్ వాసులు సుమారు 25 మంది బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం రంజిత్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నార్లగిరి రామలింగం మాట్లాడుతూ మూడోసారి నరేంద్ర మోడీ ని ప్రధాని చేయాలని లక్ష్యంతో యువత మహిళలు పార్టీలో చేరడం జరుగుతుంది. అతి తొందరలో కూడా బాబుజి నగర్ కాజీపేట నగరవాసులు బిజెపి పార్టీలో భారీ ఎత్తున చేయడం జరుగుతుంది. ఎంపీగా ఆరూరి రమేష్ గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో రవి, శిరీష్ కుమార్ ,జి.రవి, కె ఫణింద్ర ,ఎం నరేంద్ర ,జి విజయ, జి అనిత, విక్టర్ ,అజయ్ కుమార్, జయశంకం పాల్గొన్నారు.

## హనుమకొండ బస్టాండ్ లో ప్రమాదవశాత్తు బస్సు కింద పడిన మహిళ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఆర్టీసీ బస్సు టైర్లకింద పడిన మహిళా.ప్రమాదంలో మహిళకు రెండు కాళ్ల విరిగిపోయిన ఘటనప్రమాదానికి గురైన మహిళా హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాకకు చెందిన మహిళగా సమాచారం.ముదిరాజు కులానికి చెందిన కావటి రాజక్క వయస్సు 48ఏండ్లు గా తెలుస్తోంది సదరు మహిళ వృత్తిరీత్యా చేపలు అమ్ముకునే మహిళగా సమాచారం.ప్రమాదానికి సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది బందువులకు సమాచారం అందించిన తోటి ప్రయాణికులు సంఘటన స్థలానికి చేరిన పోలీసులు వైద్యం కోసం ఆసుపత్రికి తరలింపు.

## రాజకీయాల్లో విలువలకు తిలోదకాలు ఇచ్చిన పాలక పార్టీలు





**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాజకీయాల్లో నీతి నిజాయితీ విలువలకు తిలోదకాలు ఇచ్చిన పాలక పార్టీలను తిరస్కరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిక్కచ్చిగా పోరాడుతున్న ఎంసిపిఐ(యు), బిఎల్ఎఫ్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఎం సి పి ఐ (యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎంసీపీఐ(యు), బిఎల్ఎఫ్ సంయుక్త వరంగల్ పార్లమెంటరీ స్థాయి సమావేశం పార్లమెంట్ కన్వీనర్ నర్రా ప్రతాప్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగిన సమావేశం లో మాట్లాడుతూ. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బలపరిచిన ఎంసిపిఐ (యు) వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా తెలంగాణ ఉద్యమకారిణి మాస్ సావిత్రి బరిలో నిలుస్తున్నదని ప్రజలందరూ ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మాస్ సావిత్రి కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు నీల రవీందర్ గడ్డం నాగార్జున బిఎల్ఎఫ్ జిల్లా నాయకులు వంగల రాగసుధా సుంచు జగదీశ్వర్ ఐతమ్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి పెళ్లికి గోటి తలంబ్రాల బియ్యం

**కోదాడ అక్షిత ప్రతినిధి**




కోదాడ లోని కోదండ రామాయణంలో ఈ నెల 17న జరిగే శ్రీరామనవమి రోజున సీతారాముల కళ్యాణానికి వడ్లు వలచి తలంబ్రాల బియ్యం కార్యక్రమం శుక్రవారం స్థానిక రామాలయంలో మహిళలు చేపట్టారు. ఎంతో నిష్టతో తలంటు స్నానాలు చేసివడ్లు వలచి సీతారాముల కల్యాణానికి తలంబ్రాల బియ్యం సిద్ధం చేస్తున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన రామాలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనున్న నేపథ్యంలో సీతారాముల కల్యాణానికి తలంబ్రాల బియ్యం తయారు చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. కళాశాల బాలికలు సహితం ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఆసక్తి చూపడం విశేషం.ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# గోబెల్స్ ప్రచారం




ప్రధాని నరేంద్ర మోడీ–అమిత్ షా ద్వయం, బిజెపి–దాని వాట్సప్ యూనివర్సిటీలు బిజెపికి 370 సీట్లు, తన కూటమిలోని ఇతర పార్టీలకు మరో 30 సీట్లు మొత్తం 400 సీట్లు సాధిస్తామని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయి. ఇదో పెద్ద కుట్ర. 'ఇండియా' బ్లాక్ పార్టీల నైతిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీసేందుకు, ప్రజా మైండ్ గేమ్‌ని మార్చేందుకు ఇలా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. ఇందులో ఎలాంటి వాస్తవం లేదు. బిజెపి 180 సీట్లు దాటడం గగనమే.దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో మొత్తం 128 లోక్‌సభ స్థానాలున్నాయి. వీటిలో బిజెపి 2019 ఎన్నికలలో 29 స్థానాలు గెలిచింది. కర్ణాటకలోని 28 స్థానాలకుగాను 25 స్థానాలు, తెలంగాణలో నాలుగు స్థానాలను బిజెపి గెలిచింది. ఇప్పుడు కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఆ రాష్ట్రంలో బిజెపి 10 స్థానాలకు పరిమితమయ్యే అవకాశం ఉన్నది. తెలంగాణలో గెలిచిన నాలుగు స్థానాలకు అటు ఇటుగా ఉండొచ్చు. తమిళనాడు, కేరళలో సీట్లు పొందే అవకాశం లేదు. తమిళనాడులో ఎన్డీఏ పక్షమైన ఏఐడీఎంకే కూడా ఇప్పుడు దూరమైంది. ఏపీలో టిడిపితో పొత్తు కుదిరినందున ఒకటో, రెండో సీట్లు రావడానికి అవకాశం ఉన్నది.

దేశంలోని మొత్తం 543 లోక్‌సభ స్థానాల్లో దక్షిణాదికి చెందిన 128 స్థానాలు పోగా మిగిలిన 415 స్థానాలలో ఎన్డీఏ కూటమి రమారమి 385 స్థానాలు సాధించాలి లేదా బిజెపి 355 స్థానాలు సాధించాలి. ఎన్డీఏ మిత్ర పక్షాలైన జనతాదళ్ (యునైటెడ్), శివసేన (ఏకనాథ్ షిండే), ఎన్సీపీ (అజిత్ పవార్), ఎన్డీఏ లోని ఇతర చిన్న, చితక పార్టీలకు కేటాయించిన సీట్లు పోగా బిజెపి ఉత్తర భారతంలో పోటీ చేసే సీట్లే 350కి కొద్దిగా అటు ఇటుగా ఉంటాయి.నార్త్ ఇండియాలో బిజెపి పోటీ చేసే అన్ని సీట్లు గెలిస్తే గాని 370 సీట్లు సాధించలేదు. ఉత్తర భారత రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో ఇటీవల కాలంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బిజెపికి ఊపునిచ్చిన మాట నిజమే. కానీ లోక్‌సభ ఎన్నికలలో ఈ మూడు రాష్ట్రాల నుండి అదనంగా బిజెపి సాధించేదేమీ లేదు. ఈ మూడు రాష్ట్రాలలో 65 లోక్‌సభ స్థానాలుండగా, 2019 లోక్‌సభ ఎన్నికలలో బిజెపి 61 స్థానాలను, ఎన్డీఏ భాగస్వామ్య పక్షం ఒక స్థానంలో గెలుపొందాయి. అదనంగా గెలుపొందడానికి 3 స్థానాలే ఉన్నాయి. రాజస్థాన్ 2023 అసెంబ్లీ ఎన్నికలలో బిజెపికి, కాంగ్రెస్‌కు ఓట్ల తేడా 2.14 శాతం మాత్రమే. వామపక్షాలు, ఇతర మిత్రపక్షాలతో కాంగ్రెస్ పొత్తులు పెట్టుకుంటే ఫలితం మరో విధంగా ఉండేది. ఈ రాష్ట్రాలలో బిజెపికి 15 నుండి 20 స్థానాలు తగ్గడమే తప్ప పెరిగే అవకాశం లేదు. 2019 ఎన్నికలలో గుజరాత్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలోని 52 లోక్‌సభ స్థానాలకు గాను 52 స్థానాలను (100 శాతం సీట్లు) బిజెపి గెలుపొందింది. హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం%ా%ఢిల్లీ, గుజరాత్‌లో ఆప్, కాంగ్రెస్ మధ్య ఎన్నికల పొత్తు కుదరడం, రైతాంగ ఉద్యమంలో హర్యానా రైతులు పెద్దఎత్తున పాల్గొంటున్న నేపథ్యంలో బిజెపికి కనీసం 15 సీట్లు తగ్గే అవకాశం ఉన్నది.80 లోక్‌సభ స్థానాలు కలిగిన ఉత్తరప్రదేశ్‌లో 2019లో 49.98 శాతం ఓట్లతో 62 స్థానాలు బిజెపి గెలిచింది. 2014తో పోల్చితే 9 సీట్లు తగ్గాయి. 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో 41.29 శాతం ఓట్లు మాత్రమే బిజెపి పొందింది. యు.పి లో అయోధ్య తప్ప మిగతా ప్రాంతాల అభివృద్ధిని పట్టించుకోకపోవడం, సమాజ్‌వాది పార్టీ, కాంగ్రెస్‌ల మధ్య ఎన్నికల పొత్తు కుదరడం, ప్రభుత్వ వ్యతిరేకత తదితర కారణాల వలన బిజెపికి గత లోక్‌సభ ఎన్నికలతో పోల్చితే కనీసం 30 సీట్లు తగ్గే అవకాశం ఉన్నది.హిందీ బెల్టులో మరో ముఖ్యమైన రాష్ట్రం బీహార్. 40 లోక్‌సభ స్థానాలకుగాను 2019లో బిజెపికి 17, ఎన్డీఏ పక్షాలైన జనతాదళ్ (యునైటెడ్)కు 16, లోక్‌జనశక్తి పార్టీ (ఎల్జీపి)కి 6 స్థానాలు వచ్చాయి. నితీష్‌కుమార్ ఊసరవెల్లి రంగులు మార్చినట్లు ప్రభుత్వాలను మార్చడం, బిజెపి నీతిమాలిన చర్యలు, ప్రభుత్వ వ్యతిరేకత వెరసి రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జెడి), కాంగ్రెస్, వామపక్ష కూటమి సగానికి పైగా సీట్లు గెలుచుకునే అవకాశం ఉన్నది.జార?ండ్ మొత్తం 14 సీట్ల గాను 2019లో బిజెపి 11, మిత్రపక్షం ఆల్ జార?ండ్ స్టూడెంట్ యూనియన్ (ఏజేఎస్‌యు) ఒక స్థానంలో గెలిచింది. ఇప్పుడు కాంగ్రెస్, జార?ండ్ ముక్తి మోర్చా (జెఎమ్ ఎమ్) మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పరిశీలకుల అంచనా.మహారాష్ట్రలోని 42 లోక్‌సభ స్థానాలకుగాను 2019లో బిజెపి 23, అప్పటి ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైన శివసేన 18 స్థానాలను పొందాయి. కాంగ్రెస్ ఒకటి, ఎన్సీపి నాలుగు, ఎంఐఎం ఒక స్థానంలో గెలిచాయి. ఇప్పుడు శివసేన (ఏకనాథ్ షిండే), ఎన్సీపి (అజిత్ పవార్) ఎన్డీఏతో ఉన్నారు. శివసేన (ఉద్దవ్ థాకరే), ఎన్సీపి (శరద్ పవార్) 'ఇండియా' బ్లాక్‌తో ఉన్నారు. 'ఇండియా' బ్లాక్ పక్షాలు ఐదు సీట్ల కంటే పెరిగే పరిస్థితి ఉంది తప్ప తగ్గేదైతే లేదు.పశ్చిమ బెంగాల్, ఒరిస్సా మొత్తం 63 సీట్లలో 2019లో బిజెపి పొందిన సీట్లు 26, కాంగ్రెస్ 3, బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ 22, ఒరిస్సాలో బిజు జనతాదళ్ 12 స్థానాలలో గెలుపొందాయి. ఈ రెండు రాష్ట్రాల్లో బిజెపికి బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, ఒరిస్సాలో బిజెడి ప్రత్యర్థి పార్టీలు. ఈ రాష్ట్రాల్లో బిజెపికి గతం కంటే సీట్లు పెరిగే అవకాశం లేదు.పంజాబ్ 13, జమ్మూ కాశ్మీర్ 6, గోవా 2%ా%మొత్తం 21 సీట్లలో 2019లో బిజెపి 6, కాంగ్రెస్ 9, అప్పటి ఎన్డీఏ పక్షమైన శిరోమణి అకాలీదళ్ 2, యుపిఏ పక్షం జమ్మూ అండ్ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ 3, ఆప్ ఒక సీటు గెలుపొందాయి. ఇప్పుడు బిజెపి తిరిగి 6 సీట్లు పొందడం గగనమే.

సెవెన్ సిస్టర్స్‌గా పిలవబడే ఏడు ఈశాన్య రాష్ట్రాల్లో పెద్ద రాష్ట్రమైన అస్సాంలో 14 లోక్‌సభ స్థానాలు వుండగా, మిగతా ఆరు రాష్ట్రాల్లో పది లోక్‌సభ స్థానాలున్నాయి. సహోదర రాష్ట్రం సిక్కింలో ఒక లోకసభ స్థానం. మొత్తం 25 స్థానాలకు గాను 2019 జనరల్ ఎన్నికలలో బిజెపి 15, ఎన్డీఏ పక్షాలు మరో ఐదు గెలిచాయి. అదనంగా ఇక్కడ బిజెపికి, ఎన్డీఏకు సీట్లు పెరిగే అవకాశం లేదు.

# మెకిన్సీలో 360 ఉద్యోగుల కోత




**న్యూయార్క్ :**

పొదుపు చర్యల్లో భాగంగా టెక్ దిగ్గజాలు వరుసగా వేటు వేస్తున్నాయి. మరోవైపు ఆర్థిక మాంద్యం భయాల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలకు దిగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రముఖ గ్లోబల్ కన్సల్టింగ్ దిగ్గజం మెకిన్సీ 360 మంది ఉద్యోగులను ఇంటికి పంపించనుందని బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. సంస్థలో పనిచేస్తున్న వారిలో 3 శాతం మందిని తొలగించే యోచనలోనూ ఉందని పేర్కొంది. డిజైన్, డేటా ఇంజినీరింగ్, క్లౌడ్, సాఫ్ట్‌వేర్ సహా పలు విభాగాల్లో పనిచేస్తున్న సుమారు 12,000 మంది సిబ్బందిపై ఈ లేఆఫ్స్ ప్రభావం ఉండనున్నట్లు పేర్కొంది. తొలగింపులతో పాటు పలువురు ఉద్యోగుల పనితీరుపై కూడా హెచ్చరించినట్లు తెలిపింది. సుమారు 3వేల మంది ఉద్యోగులను పనితీరులో మెరుగుదల అవసరం గురించి హెచ్చరించినట్లు బ్లూమ్‌బర్గ్ పేర్కొంది.

# లక్షద్వీప్‌లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తొలి శాఖ ఏర్పాటు

**న్యూఢిల్లీ :**

దేశంలోనే అతిపెద్ద ప్రయివేటు రంగ విత్త సంస్థ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తన సేవలను లక్షద్వీప్‌కు విస్తరించినట్లు ప్రకటించింది. లక్షద్వీప్ రాజధాని కవరాట్టిలో తన శాఖను ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. అక్కడ ఏర్పాటు చేసిన తొలి ప్రయివేటు బ్యాంకింగ్ శాఖ ఇదే కావడం విశేషం. ఇటీవల పర్యాటకంలో లక్షద్వీప్‌కు విశేష ప్రచారం లభించడంతో భవిష్యత్తు పర్యాటకులను దృష్టిలో పెట్టుకుని అక్కడ కొత్త శాఖను ఏర్పాటు చేసింది.




# గడ్డు కాలం ముగిసింది.. గాడిన పడుతున్నాము.. : విస్తారా సిఇఒ వెల్లడి

**న్యూఢిల్లీ :**



ఇటీవల పైలట్ల నుంచి తీవ్ర ఆందోళనను ఎదుర్కొన్న విస్తారా ఎయిర్‌లైన్స్ కార్యకలాపాలు తిరిగి పుంజుకుంటున్నట్లు ప్రకటించింది. గత వారం చోటు చేసుకున్న సర్వీసుల రద్దు, ఆలస్యంపై విస్తారా ఎయిర్‌లైన్స్ సిఇఒ వినోద్ కన్నన్ విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం గడ్డు పరిస్థితులు తొలగిపోయాయని సిబ్బందితో నిర్వహించిన ఆన్‌లైన్ సమావేశంలో పేర్కొన్నారు. కార్యకలాపాలు కూడా గాడిన పడ్డాయని తెలిపారు. ఏప్రిల్ నుంచి అమల్లోకి వచ్చిన కొత్త కాంట్రాక్టుతో వేతనాలు తగ్గుతాయని విస్తారా పైలట్లు అసంతృప్తితో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థ నిర్ణయాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. అనారోగ్యం సాకుతో వారంతా మూకుమ్మడిగా సెలవులు పెట్టారు. దీంతో మార్చి 31 నుంచి ఏప్రిల్ 2 మధ్య సగానికి పైగా సర్వీసులు రద్దయ్యాయి. అర్ధంతరంగా విమానాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దీనిపై విస్తారా యాజమాన్యాన్ని రెగ్యులేటర్ డిజిసిఎ తీవ్రంగా హెచ్చరించిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలోనే ఆ సంస్థ పైలట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాజీకి వచ్చిందని సమాచారం. వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వటంతో వివాదం సద్దుమణిగినట్లు ఆ వర్గాలు తెలిపాయి. తాము ప్రణాళికలను మరింత పటిష్ఠంగా రూపొందించి ఉండాల్సిందని కన్నన్ పేర్కొన్నారు. ఈ అనుభవం తమకు ఒక గొప్ప గుణపాఠమని తెలిపారు. ఆర్థిక సంవత్సరం ఆరంభం చాలా సవాళ్లతో ప్రారంభమైందని పేర్కొన్నారు. తమ ప్రయాణికుల ఇబ్బందుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించగలిగామన్నారు. విమానాల రద్దు, ఆలస్యం వల్ల ప్రభావితమైన ప్యాసింజర్లకు తగిన పరిహారం చెల్లించామన్నారు.

# జెఎల్ఆర్ ఇండియా అమ్మకాల్లో 81% వృద్ధి

**న్యూఢిల్లీ :**

భారత్‌లో లగ్జరీ కార్ల అమ్మకాలకు డిమాండ్ పెరగింది. టాటా గ్రూపునకు చెందిన ప్రముఖ లగ్జరీ కార్ల కంపనీ జాగ్వర్ ల్యాండ్ రోవర్ (జెఎల్ఆర్) అమ్మకాలు రికార్డ్ స్థాయిలో పెరగడమే ఇందుకు నిదర్శనం. గడిచిన ఆర్థిక సంవత్సరం 2023–24లో జెఎల్ఆర్ 81 శాతం వృద్ధితో 4,436 యూనిట్లను విక్రయించింది. 2009లో భారత మార్కెట్‌లో ప్రవేశించినప్పటి నుంచి ఇదే అత్యంత మెరుగైన అమ్మకాలని పేర్కొంది. అన్నింటింకి మించి గత ఐదేళ్లలో ఈ ఏడాది నమోదు చేసిన వృద్ధే అత్యధికమని ఆ కంపెనీ పేర్కొంది. గడిచిన ఏడాదిలో మొత్తం రిటైల్ అమ్మకాల్లో రేంజ్ రోవర్ 160 శాతం, డిఫెండర్ 120 శాతం పెరిగాయని జెఎల్ఆర్ తెలిపింది. ఇక ఈ మధ్యే ప్రారంభమైన 2024 మోడల్ డిస్కవరీ స్పోర్ట్, రేంజ్ రోవర్ ఎవోక్ ఈ ఏడాదికి 50 శాతం, 55 శాతం చొప్పున వృద్ధిని నమోదు చేశాయి. 2024 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికంలో మొత్తం రిటైల్ అమ్మకాలు 43 శాతం వృద్ధితో 854 యూనిట్లుగా నమోదయ్యాయి. "గతేడాదిలో జెఎల్ఆర్ ఇండియా రిటైల్ అమ్మకాల్లో రికార్డులను సృష్టించింది. రాబోయే రోజుల్లో మా వ్యూహాలను పెంచుకుని వృద్ధిపై మరింత దృష్టి సారిస్తాం. మా ఉత్పత్తి విభాగాల్లో, ముఖ్యంగా రేంజ్ రోవర్, డిఫెండర్ బ్రాండ్‌లలో గత ఏడాది మేము సాధించిన సానుకూల లాభాలు భారతదేశంలో అధిక నాణ్యత గల ప్రీమియం లగ్జరీ వాహనాలకు పెరుగుతున్న డిమాండ్‌ను ప్రతిబింబిస్తున్నాయి." అని జెఎల్ఆర్ ఇండియా ఎండి రాజన్ అంబ తెలిపారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# భారత వృద్ధి 7 శాతంగా ఉండొచ్చు : ఎడిబి




**న్యూఢిల్లీ :**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024–25)లో భారత వృద్ధి రేటు 7 శాతంగా ఉండొచ్చని ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎడిబి) అంచనా వేసింది. ఇంతక్రితం 6.7 శాతం అంచనాతో పోల్చితే ఎక్కువ. ప్రభుత్వ, ప్రయివేటు రంగ పెట్టుబడులు పెరగడంతో పాటుగా వినియోగదారుల విశ్వాసంలోనూ మెరుగుదల వృద్ధికి మద్దతు చేయనుందని పేర్కొంది. వచ్చే 2025–26 జిడిపి 7.2 శాతం పెరగొచ్చని తెలిపింది. 2024–25లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 4.6 శాతంగా, 2025–26లో 4.5 శాతంగా ఉండొచ్చని తెలిపింది. ఈ ఏడాది అహారోత్పత్తుల ద్రవ్యోల్బణం 5.7 శాతానికి తగ్గొచ్చని ఎడిబి పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 5.4 శాతంగా ఉండొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది. మార్చి గణంకాలు వెలుపడాల్సి ఉంది.

# స్వల్పంగా పెరిగిన బంగారం, వెండి ధరలు

బంగారం ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయే తప్ప తగ్గట్లేదు.. ఇక వెండి ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి.. నిన్నటి ధరలతో పోలిస్తే గురువారం మార్కెట్ లో ధరలు భారీగా పెరిగాయి.. తులం బంగారం పై 10 రూపాయలకు పైగా పెరగ్గా, కిలో వెండి పై 100 కు పైగా పెరిగింది.. ఈరోజు హైదరాబాద్ లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,110 ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,120 ఉంది.. వెండి ధరలు కిలో రూ.89,100 ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.66,110 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,120 ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,110 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.72,120 ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,060 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.73,160. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ..66,260 ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.72,270 గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.66,110, 24క్యారెట్ల గోల్డ్ ధర రూ.72,120 లుగా ఉంది. మిగిలిన అన్ని రాష్ట్రాల్లో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.. ఇక వెండి విషయానికొస్తే.. బంగారం పెరిగితే, వెండి భారీగా తగ్గింది

# ధాన్యం సేకరణలో లోపించిన స్పష్టత

## కేంద్రం ప్రదాటు

## వ్యవహారాలతో రైతులకు నష్టం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ధాన్యం కొనుగోళ్లలో కేంద్ర,రాష్ట్రాల మధ్య సమన్వయం లేకపోవడంతో పాటు, స్పష్టమైన విధానం కూడా లేదు. దీంతో ఏటా రైతులు పంటలు అమ్ముకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిని సులభతరం చేసే ప్రయత్నాలు జరగడం లేదు. బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తోంది. ఇన్నాళ్లూ ఏటా యాసంగిలో పండిన పంటను బాయిల్డ్ రైస్‌గా మార్చి ఎఫ్‌సీఐకి అప్పగిస్తోంది. అదే పంజాబ్ అయితే ఖరీఫ్ సీజన్‌లో మాత్రమే వరి పండించి బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తున్నది. రబీలో గోధుమలను పండిస్తోంది. పంజాబ్ నుంచి కేంద్రం బాయిల్డ్ రైస్ తీసుకోవడం లేదు. ఆ రాష్ట్ర ప్రభుత్వమే మద్దతు ధరకు ధాన్యం సేకరిస్తోంది. తెలంగాణతోపాటు దక్షిణ భారతదేశం నుంచి ఎఫ్‌సీఐ సేకరించే బాయిల్డ్ రైస్‌ను సెంట్రల్ పూల్ కింద కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు పంపిస్తారు. తెలంగాణ కూడా పశ్చిమ బెంగాల్, బిహార్‌లకు బాయిల్డ్ రైస్‌ను పంపుతుంది. తెలంగాణలో బాయిల్డ్ రైస్ వినియోగం లేనందున మొత్తం బియ్యాన్ని ఎఫ్‌సీఐకే పంపిస్తూ వస్తోంది. తెలంగాణ నుంచి రా రైస్ మాత్రమే సేకరిస్తామని కేంద్రం ఇప్పటికే తెలిపింది. ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం దీనికి అంగీక రించి ఒప్పందంపై సంతకం కూడా చేసింది ఈ క్రమంలో ఇప్పుడు బాయిల్డ్ రైస్ సేకరించే అవకావం లేదని కేంద్రం స్పష్టం చేసింది. దీనికి అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి గతంలోనే లేఖను అందచేసింది. వరి కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విమర్శల పర్వం కొనసాగుతూనే ఉంది. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని.. రైతులకు భరోసా కల్పించాలి.

# ధాన్యం కొనుగోళ్లలో దళారుల పాత్ర

## సకాలంలో సేకరించలేక పోతున్న ప్రభుత్వం

## త్వరగా అమ్ముకునే యత్నాల్లో రైతులు

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

తీవ్రమైన ఎండలు, ఈదురుగాలుల బీభత్సం, అకాల వర్షాలతో ఆదరబాదరగా పంటలను అమ్మేసుకునేందుకు రైతులు ఆసక్తి చూపుతున్న వేళ దళారులు వారిని మోసం చేస్తున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం కనిపిస్తుంది. అన్నదాతల అవసరాలు, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని దళారులు అందినకాడికి దండుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఇటీవల జనగామ ఘటనలో విషయాలు బయటకు పొక్కినా ఏటా జరిగే తంతు ఇదే. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసినా.. ముందుచూపు లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పంట వేసిన తర్వాత సుమారు 3, 4 నెలల పాటు సమయం ఉంటుంది. కాని ఏటా పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినా.. ఎలాంటి ప్రయోజ నం ఉండదని రైతులు అంటున్నారు. ఈ యేడు జొన్న పంట కొనుగోళ్లపై సందిగ్ధ పరిస్థితులే కనిపిస్తున్నాయి. ఇప్పటికే జొన్న పంట చేతికి వచ్చినా.. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రతీసారి కొనుగోళ్ల పక్రియ ఆలస్యం కావడంతో సగం పంట దళారుల పాలవుతూనే ఉంది. ఈసారి కూడా అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సగం పంట అమ్మిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదంటున్నారు. ఇప్పటికే శనగ పంట కొనుగోళ్లను అర్ధాంతరంగానే నిలిపివేయడంతో అన్నదాతలు ఆగమవుతున్నారు. కొన్ని జిల్లాల్లో మార్క్‌ఫెడ్ అధికారులు సగం పంటలను మాత్రమే కొనుగోలు చేసి టార్గెట్ పూర్తయ్యిందని ప్రకటించుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితులకు అవకాశం ఇవ్వకుండా ముందుచూపుతో వ్యవహరిస్తే రైతులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు కొనుగోలు పక్రియను మొదలు పెట్టకపోవడంతో మద్దతు ధర కొందరికే దక్కే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పంట నూర్పిడి చేసిన రైతులు.. బయట మార్కెట్‌లో దళారులను ఆశ్రయించి దిగుబడులను అమ్మేసుకుంటున్నారు. దళారులు ఇంటికే వచ్చి రైతులను మభ్యపెడుతూ తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతేడాది రైతులు ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు చేపట్టడంతోనే దిగొచ్చిన ప్రభుత్వం.. చివరి సమయంలో కొనుగోళ్లు చేపట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాలకు పంట దిగుబడులు తడవడంతో మద్దతుధరలో కోతలు విధించారు. చేతికొచ్చిన పంటను చేనులోనే కుప్పలుగా పోసి అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడాల్సి వస్తుందని చెబుతున్నారు. వాతావరణం సహకరించకుంటే దిగుబడులు చేతికొచ్చినా.. కష్టంగానే ఉంటుందని వాపోతున్నారు.

# రాబోయే ఎన్నికల వ్యూహంపై చర్చ

## సీట్ల సర్దుబాట్లపైనా ఎన్‌డిఎ నేతల దృష్టి

## చంద్రబాబు నివాలసంలో నేతల భేటీ

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఎన్‌డిఎ నేతలు భేటీ అయ్యారు. ఉండవల్లిలోటీడీపీ అధినేత చంద్రబాబు నివాంలో ఎన్డీయే నేతలు భేటీ అయ్యారు.బీజేపీ రాష్ట్ర ఇన్‌ఛార్జి సిద్దార్థ నాథ్ సింగ్, పార్టీకి చెందిన ఇతర నేతలు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ భేటీలో పాల్గొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించు కుంది. ఈ భేటీలో రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని సీట్లలో అభ్యర్థుల మార్పుపై చర్చించే అవకాశం ఉంది. ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో బీజేపీకి బదులుగా టీడీపీ పోటీ చేసే అంశంపై చర్చించ నున్నారు. దీనికి బదులుగా చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం నుంచి బీజేపీకి ఛాన్స్ ఇవ్వాలని యోచిస్తున్నారు. మరికొన్ని నియోజకవర్గాలపై కూడా చర్చలు జరపనున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మూడు పార్టీల మధ్య సమన్వయం అంశం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది.అమలాపురంలో ఉన్న చంద్రబాబు.. ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకున్నారు. మరోవైపు జనసేన అధినేతన పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర ఇన్‌ఛార్జి సిద్దార్థ సింగ్, అధ్యక్షురాలు పురంధేశ్వరి సహా రాష్ట్ర బీజేపీ ముఖ్యనేతలు చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు. తమిళనాడులోని కోయంబత్తూరు ఎన్నికల పర్యటన ముగించుకుని నారా లోకేష్ ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకోనున్నారు. ఈ భేటీలో సీట్ల సర్దుబాటు, మూడు పార్టీల ఉమ్మడి ప్రచారంపై ప్రధానంగా చర్చించనున్నారు. ప్రధానంగా అనపర్తి, తంబళ్లపల్లి, కడప, జమ్మలమడుగు సీట్ల సర్దుబాటుపై చర్చించనున్నట్లు సమాచారం.

# రాజేష్ కుటుంబానికి అండగా ఉంటాం

## మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి



**హైదారాబాద్, అక్షిత ప్రతినిధి :**

యువ ఫోటో జర్నలిస్ట్ నర్రా రాజేష్ ఆకస్మిక మరణం అత్యంత విషాదకరమని, అతని కుటుంబానికి తాము అండగా ఉంటామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. శుక్రవారం నాడు బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన రాజేష్ సంస్మరణ సభ, అసోసియేషన్ నుండి బాధిత కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఆయా పత్రికల్లో ఫోటో జర్నలిస్టుగా సేవలందించిన రాజేష్, ఎంతో బాధ్యతగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించాడని ఆయన కొనియాడారు. మీడియాకు ఫోటో







జర్నలిస్టులు కళ్ళు, చెవుల లాంటి వారన్నారు. పత్రికల్లో వార్తలకు సాక్ష్యంగా నిలిచేది ఫోటోలేనని, ఆ ఫోటోల కోసం ఫోటో జర్నలిస్టులు పడే తిప్పలు వర్ణనాతీతమని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పాత్రికేయ వృత్తి అభద్రతా, అత్యంత ప్రమాద కరమైనట్లు ప్రజాస్వామిక దేశాలకు ఐక్యరాజ్య సమితి ఎప్పుడో సూచించిందని ఆయన గుర్తుచేసారు. ఫోటో, వీడియో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత పై మీడియా సంస్థల యాజమాన్యాలు దృష్టి సారించాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీ మాట్లాడుతూ, ప్రాణాలను ఫణంగా పెట్టి మీడియా రంగంలో వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్న ఫోటో, వీడియో జర్నలిస్టుల జీవితాలు అంధకారంలో మగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో లాఠిలను, తూటాలను, కేసులను లెక్కజేయకుండా ఫోటో జర్నలిస్టులు పోషించిన సాహసవంతమైన పాత్ర అభినందనీయమన్నారు. ఫోటో, వీడియో జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం తమ సంఘం నాటి నుండి నేటివరకు అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఎప్పుడూ చిరునవ్వులతో పలకరించే రాజేష్ ఆకస్మిక మృతి తమను ఎంతో కలచివేసిందని, అతని కుటుంబానికి చేయూతనిస్తామని విరాహత్ అన్నారు. హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ, రాజేష్ మృతితో తమ సంఘం క్రియాశీలక సభ్యుడిని కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంగాధర్, ప్రధాన కార్యదర్శి హరి, జె.ఎన్.జె.హెచ్.ఎస్ అధ్యక్షులు బి.కిరణ్ కుమార్, రాజేష్ భార్య లావణ్యతో పాటు ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఈవీఎం ర్యాండమైజేషన్

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహణ

## వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

శాస్త్రీయంగా పకడ్బందీ ప్రణాళికతో తొలి విడత ఈవీఎం ర్యాండమైజేషన్ పక్రియను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. జిల్లా కలెక్టరేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన తొలి విడత ర్యాండమైజేషన్ పక్రియకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి హాజరయ్యారు. తొలుత కలెక్టర్ డిల్లీరావు.. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఎన్నికల నిర్వహణలో భాగమైన ఈవీఎం ర్యాండమైజేషన్ పక్రియ గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. తిరువూరు నియోజకవర్గంలో 234 పోలింగ్ స్టేషన్లు, విజయవాడ పశ్చిమలో 253, విజయవాడ సెంట్రల్‌లో 257 పోలింగ్ స్టేషన్లతో పాటు 10 ఆగ్జలరీ పోలింగ్ స్టేషన్లు, మైలవరంలో 295 పోలింగ్ స్టేషన్లతో పాటు ఒక ఆగ్జలరీ పోలింగ్ స్టేషన్, నందిగామలో 222, జగ్గయ్యపేట నియోజకవర్గంలో 222 పోలింగ్ స్టేషన్లు మొత్తం 1,792 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వివరించారు. అదే విధంగా విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి 2,151 కంట్రోల్ యూనిట్లు, 2,151 బ్యాలెట్ యూనిట్లు, 2,330 వీవీప్యాట్‌లు అవసరమని.. ఇదే స్థాయిలో అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎంల అవసరం ఉందన్నారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా అదనపు యూనిట్లను కూడా అందుబాటులో ఉంచనున్నట్లు వివరించారు. ఈవీఎం మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా ఆన్‌లైన్లో ర్యాండమైజేషన్ పక్రియను విజయవంతంగా పూర్తిచేసిన అనంతరం ఈ డేటా ఆధారంగా గొల్లపూడిలోని ఈవీఎం గోదాము వద్ద ఈవీఎంలను నియోజకవర్గాలకు అందించే పక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ర్యాండమైజేషన్ డేటా ఆధారంగా పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లతో పాటు వీవీప్యాట్‌లను అందించే పక్రియ సజావుగా సాగుతోందని తెలిపారు. ఎక్కడా ఎలాంటి గందరగోళానికి తావులేకుండా, ఒక నియోజకవర్గానికి వెళ్లాల్సిన ఈవీఎం వేరే నియోజకవర్గానికి వెళ్లిందనే దానికి ఆస్కారం లేకుండా రిటర్నింగ్ అధికారులు, సహాయ సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ పనిచేస్తున్నట్లు వెల్లడించారు. కోడ్ స్కానింగ్, యూనిట్లను బాక్సులో ఉంచడం తదితర పనులన్నీక్రమపద్ధతిలో జరుగుతున్నట్లు తెలిపారు. మామూలుగా అయితే ఈ పక్రియ జరగడానికి నాలుగైదు రోజుల పడుతుందని.. అయితే పకడ్బందీ సన్నద్ధత కారణంగా ఒకటిన్నర రోజుల్లోనే పూర్తవుతుందని వివరించారు. ఇక్కడి నుంచి అత్యంత భద్రత మధ్య తరలించే ఈవీఎంలను ఆయా నియోజకవర్గాల ఆర్‌వోల పరిధిలోని స్ట్రాం÷–రగ్ రూమ్‌లలో భద్రపరచడం జరుగుతుందన్నారు. ఇందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ పక్రియలో భాగస్వాములవుతున్న రాజకీయ పార్టీల ప్రతినిధుకుల ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 13, 14 తేదీల్లో పీవోలు, ఏపీవోల శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఆర్‌వో బీహెచ్ భవానీ శంకర్, కేఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఆర్‌వో కిరణ్మయి, నందిగామ ఆర్‌డీవో కె.మాధవి, తిరువూరు ఆర్‌డీవో ఎ.రవీంద్రరావు, జగ్గయ్యపేట ఆర్‌వో జి.వెంకటేశ్వర్లు, ఈవీఎం నోడల్ అధికారి జి.మహేశ్వరరావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులతో పాటు వై.రామయ్య (టీడీపీ), ఎల్.శివరామ ప్రసాద్ (వైఎస్ఆర్‌సీపీ), పీవీ శ్రీహరి (బీజేపీ), డీవీ కృష్ణ (సీపీఐ–ఎం), షేక్ అబ్దుల్ సత్తార్ (వైఎస్ఆర్ సీపీ) తదితరులు హాజరయ్యారు. మొత్తం పక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు.



# కాంగ్రెస్‌తో సిపిఎం పొత్తు ఖరారు

## పలు అసెంబ్లీ సీట్లలో అభ్యర్థుల వెల్లడి

## ఇరుపార్టీలు కలసి పోటీ చేయాలని నిర్ణయం

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తు రాజకీయాలు ఆసక్తి రేపుతున్నాయి. అధికార వైసీపీని గద్దె దించి రాక్షస పాలనను అంతమొందించాలనే లక్ష్యంతో టీడీపీ–జనసేన–బీజేపీ పార్టీలు ఇప్పటికే కూటమిగా జట్టు కట్టాయి. ఈ క్రమంలో ఏపీలో కాంగ్రెస్, వామపక్ష పార్టీల మధ్య పొత్తు కుదిరింది. టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి సిద్ధపడిన స్థితిలో వామపక్షాలు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవాలని నిర్ణయించుకున్నాయి. పొత్తులో భాగంగా సీపీఎం తరపున ఒక ఎంపీ, 8 మంది ఎమ్మెల్యేలు పోటీ చేసేందుకు కాంగ్రెస్ తో ఒప్పందం కుదిరింది. అరకు (ఎస్టీ) పార్లమెంట్ స్థానానికి పాచిపెంట అప్పలనర్సయ్య, రంపచోడవరం కు లోతా రామారావు, నెల్లూరు సిటీకి మూలం రమేష్, కురుపాం (ఎస్టీ)కి మండంగి రమణ, గాజువాక నుంచి మరడాన జగ్గునాయుడు, విజయవాడ సెంట్రల్ కు చిగురుపాటి బాబురావు, గన్నవరం నుంచి కళ్లం వెంకటేశ్వరరావు, మంగళగిరికి జొన్నా శివశంకర్ పోటీ చేస్తుండగా పాణ్యం స్థానాన్ని పెండింగ్ లో ఉంచారు. అరకు (ఎస్టీ) పార్లమెంట్ స్థానానికి పాచిపెంట అప్పలనర్సయ్య బరిలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ హక్కుల కోసం పోరాడేది తమ పార్టీ మాత్రమేనని ఈ ప్రయాణంలో భాగంగా వామపక్షాలతో పొత్తు పెట్టుకున్నట్లు పీసీసీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. తామంతా కలిసి పోరాటం చేస్తామని వెల్లడించారు. ప్రత్యేక హోదా విషయంలో వైఎస్ జగన్, చంద్రబాబు ఇద్దరూ విఫలమయ్యారని ఘాటుగా విమర్శించారు. ఈ క్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే తుది జాబితాను ప్రకటించింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. సిపిఐ(యం) రాష్ట్ర కమిటి సమావేశం వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. దీనికి పోలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు హాజరయ్యారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపి దాని మిత్ర పక్షాలైన టిడిపి, జనసేనలను, బిజెపికి కొమ్ముకాస్తున్న నిరంకుశ వైసిపిని ఓడిరచడానికి ఇండియా వేదిక పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు చేసుకొని ఉమ్మడిగా పోటీ చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ చేసిన నిర్ణయం మేరకు సిపిఐ, కాంగ్రెసు పార్టీలతో చర్చల అనంతరం జరిగిన ఒప్పందం ప్రకారం ఆయా స్థానాలలో పోటీ చేయాలని రాష్ట్ర కమిటీ సమావేశం నిర్ణయించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రధానమైన రెండు పార్టీలు, కూటములు బిజేపీకి లొంగిపోయిన నేపథ్యంలో ప్రధానమైన ఆ రాజకీయ కర్తవ్య నిర్వహణలో ఇండియా వేదిక పార్టీలు ఐక్యంగా సర్దుబాటు చేసుకొని పోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలిపారు. గతంలో సిపియం పది అసెంబ్లీ స్థానాలు ప్రకటించినప్పటికీ రాజకీయ ఆవశ్యకత రీత్యా కాంగ్రెసుతో పై ఒప్పందం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాపితంగా సిపిఐ(యం) శ్రేణులు ఇండియా వేదిక పార్టీలైన సిపిఐ(యం), సిపిఐ, కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, రాష్ట్ర ప్రజానీకం ఓట్లు వేసి గెలిపించాలని వి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

# విలువలేని చోట ఉండలేకే కాంగ్రెస్‌లో చేరిక

## షర్మిలను సిఎం చేయడమే లక్ష్యం

## వైసీపీ ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

**చిత్తూరు అక్షిత ప్రతినిధి :**

విలువ లేని పార్టీలో ఇమడలేకే కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు పూతలపట్లు వైసీపీ ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు అన్నారు. రాజకీయ భవిష్యత్ ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీలోకి మళ్లీ చేరడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా బాగా పని చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు చెప్పారు. అయినప్పటికీ అధిష్టానం గుర్తించకపోవడం చాలా బాధాకరమని వాపోయారు. గతంలో పార్టీకి ద్రోహం చేసిన వారిని ఈరోజు పక్కన కూర్చుని పెట్టి టికెట్ ఇవ్వడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. పూతలపట్టులో నిర్వహించిన సిద్ధం సభకు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అయిన తనకు ఆహ్వానం రాకపోవడం కలచివేసిందని వాపోయారు. రాబోయే రోజుల్లో వైఎస్. షర్మిలను ముఖ్యమంత్రిని చేయడమే తమ ధ్యేయమని ఎమ్మెస్ బాబు అన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలో తన సత్తా చూపిస్తానని వైసీపీకి సవాల్ విసిరారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ కు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి పూర్తి సహకారం అందుతుందని తెలిపారు. బంగారు పాళ్యంలో ఈనెల 15వ తేదీన పీసీసీ అధ్యక్షురాలు షర్మిల బస్సు యాత్ర ఉంటుందని ఎమ్మెస్ బాబు వెల్లడించారు. కాగా.. పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేశారు. ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పూతలపట్టులో సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఎంఎస్ బాబుకు వైఎస్సార్‌సీపీ సీటు కేటాయించలేదు. ఆయనకు బదులుగా మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్‌కు టికెట్ ఇచ్చారు.. దీంతో ఎంఎస్ బాబు వైసీపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ప్రజాప్రతినిధులపై కేసుల వ్యవహారం

## వివరాలు ఇవ్వకపోవడంపై కోర్టులో కేసు

## అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

ప్రజా ప్రతినిధులపై ఉన్న కేసుల వివరాలు ఇవ్వకపోవడం పట్ల ఏపీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేష్, అచ్చెన్నాయుడు నారాయణ అయ్యన్నపాత్రుడు, రామచంద్ర యాదవ్‌పై ఉన్న కేసుల వివరాలు ఇవ్వకపోవడంపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. మార్చి ఒకటో తేదీన డీజీపీకి లేఖ రాసినప్పటికీ ఈరోజు వరకు వివరాలు ఇవ్వకపోవడంపై సీనియర్ న్యాయవాది దమ్మాల పాటి శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. చంద్రబాబు పై కేసులకు సంబంధించి నేటి వరకు వివరాలు ఇవ్వలేదని కోర్టు దృష్టికి శ్రీనివాస్ తీసుకొచ్చారు. ఫాం7లో కేసుల వివరాలు తప్పనిసరిగా పొందుపరచాల్సిన అవసరం నామినేషన్ల నిబంధనలో ఉందని న్యాయవాదులు దమ్మాలపాటి, ఉమేష్ చంద్ర, వివి సతీష్ పేర్కొన్నారు. వివరాలు పేర్కొనకపోతే నామినేషన్లు తిరస్కరించే అవకాశం ఉందని కోర్టుకు లాయర్లు వివరించారు. ఈ సమాచారం మొత్తాన్ని ఇవ్వాలంటే ఎలా సాధ్యమవుతుందని, డీజీపీ కార్యాలయానికి ఇబ్బంది అవుతుందని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. గతంలో రఘురామకృష్ణరాజుపై ఉన్న కేసుల వివరాలను డీజీపీనే ఇచ్చారన్న విషయాన్ని ఈ సందర్భంగా లాయర్ ఉమేష్ చంద్ర గుర్తుచేశారు. కేసుల వివరాలు ఇవ్వడానికి ఉన్న ఇబ్బందులు ఏమిటని న్యాయమూర్తి ప్రశ్నించారు. అవసరమైతే నలుగురు అధికారులను నియమించి వెంటనే కేసుల వివరాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. డీజీపీని అడిగి వివరాలు తెలపాలని ప్రభుత్వ న్యాయవాదిని హైకోర్టు ఆదేశించింది. ఈనెల 18 నుంచి నామినేషన్లు ప్రారంభమై 25తో ముగుస్తాయని, అందువల్ల వెంటనే వివరాలు ఇవ్వాలని న్యాయవాదులు కోరారు. వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను 16కు వాయిదా వేసింది.

# ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

## ఫస్టియర్‌లో 67 శాతం..సెకండ్‌లో 78 శాతం ఉత్తీర్ణత

## 84 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా మొదటి స్థానం

## 81శాతంతో గుంటూరు, 79శాతంతో ఎన్టీఆర్ జిల్లా

## ఫెయిలయిన వారికి మేలోనే సప్లిమెంటరీ పరీక్షలు

## అభ్యర్థులు ఎవరూ ఆందోళన చెందవద్దన్న బోర్డు కార్యదర్శి

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ఫలితాలువిడుదలయ్యాయి. తాడేపల్లిలోని ఇంటర్మీడియట్ విద్యా కార్యాలయంలో ఇంటర్ బోర్డ్ కార్యదర్శి ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ ఫస్టియర్‌లో 67 శాతం మంది ఉత్తీర్ణులవగా, రెండో సంవత్సరంలో 78 శాతం ఉత్తీర్ణత నమోదయింది. మొదటి సంవత్సరం ఫలితాల్లో 84 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలువగా, 81 శాతంతో గుంటూరు, 79 శాతంతో ఎన్టీఆర్ జిల్లా మూడో స్థానంలో ఉంది. ఇక సెకండియర్ ఫలితాల్లో 90 శాతంతో కృష్ణా జిల్లా ప్రథమస్థానంలో ఉండగా, 87 శాతంతో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు ద్వితీయస్థానం, 84 శాతంతో విశాఖ జిల్లాకు తృతీయస్థానంలో నిలిచింది. ఇంటర్ పరీక్షలు మార్చి 1 నుంచి 20 వరకు జరిగిన విషయం తెలిసిందే. ప్రథమ సంవత్సరానికి సంబంధించి 5,17,617, ద్వితీయ సంవత్సరం 5,35,056 మంది పరీక్ష ఫీజు చెల్లించగా.. వీరిలో 9,99,698 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలు ముగిసిన 22 రోజుల వ్యవధిలోనే ఫలితాలను విడుదల చేశారు. ఫస్టియర్ ఫలితాల్లో 67 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. సెకండియర్ ఫలితాల్లో 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి సౌరభ్ గౌర్ తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మేలోనే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మే 24 నుంచి జూన్ 1 వరకూ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు రెగ్యులర్ లో పాస్ అయ్యారా.?, సప్లిమెంటరీలో పాస్ అయ్యారా.? వంటివి మార్కుల జాబితాలో ఏమీ వివరాలు ఉండవని.. విద్యార్థులు కంగారు పడాల్సిన అవసరం లేదని అన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు క్షణికావేశానికి లోను కావద్దని అన్నారు. ఇంటర్ పేపర్ల మూల్యాంకనం పకడ్బందీగా నిర్వహించినట్లు అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులకు మార్కులపై ఏమైనా అనుమానాలు ఉంటే రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ 18 నుంచి 24 వరకూ ఫీజు చెల్లించాలని సూచించారు. అనంతరం ఆ పక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. అలాగే, సప్లిమెంటరీ, ఇంప్రూవ్ మెంట్ కోసం విద్యార్థులు ఈ నెల 18 నుంచి 24 వరకూ ఫీజు చెల్లించాలని వివరించారు. ఫీజు వివరాలు, పరీక్షల టైం టేబుల్ వివరాలు అన్నీ అధికారిక వెబ్ సైట్స్ లో అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు సంబంధించిన ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. రెగ్యులర్ విద్యార్థులతోపాటు ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు సంబంధించిన ఫలితాలను కూడా వెల్లడించారు. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచారు. విద్యార్థులు తమ రోల్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదుచేసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫలితాలను తెలుసు కోవచ్చు. పరీక్షలు పూర్తయిన 22 రోజుల్లోనే రికార్డుస్థాయిలో ఇంటర్ బోర్డు ఫలితాలు ప్రకటించడం విశేషం. ఫలితాల్లో ఎప్పటిలాగా కృష్ణా జిల్లా 84 శాతంతో ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది. గుంటూరు జిల్లా 81 శాతం ఉత్తీర్ణతతో రెండో స్థానంలో, 79 శాతం ఉత్తీర్ణతతో ఎన్టీఆర్ జిల్లా మూడో స్థానంలో నిలిచాయి. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 1,559 సెంటర్లలో మార్చి 1 నుంచి 20 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మార్చి 1 నుంచి 19 వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు, మార్చి 2 నుంచి 20 వరకు రెండో సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు.

# వైసిపిలో నివురుగప్పిన అసమ్మతి

## మార్పులకు అవకాశం లేదంటున్న సజ్జల

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

టిక్కెట్ కేటయింపు తరవాత వైసిపిలో నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి మెల్లగా బయటపడుతోంది. పార్టీలో ఉండేవారు ఉంటున్నారు. లేనివారు ఇతర పార్టీల్లో చేరుతున్నారు. అనేకులకు టిక్కట్లు దక్కకపోగా, కొందరిని వేరే నియోజకవర్గాలకు మార్చడంతో పార్టీలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఇంతకాలం జగన్ నాయకత్వానికి ఎదురులేదని అంతా భావించారు. అయితే ఇదంతా పదవులు ఉన్నంత వరకే అన్నది స్పష్టం అయ్యింది. ఆయా జిల్లాల్లో అసమ్మతి సెగలు వైసిపిని కుదిపేసాయి.అలాంటిదేమీ లేదని నాయకులు ప్రకటించుకున్నా..బాలినేని ఎంతగా బుజ్జగించాల్సి వచ్చిందో చూస్తే తెలుస్తుంది. తమ నేతలకు టిక్కెట్లు దక్కనందుకు వారి అనుచరులు పలు జిల్లాల్లో ఆందోళనలు కొనసాగాయి. టిక్కెట్ రాకున్నా కొందరు అసంతృప్తి ఎమ్మెల్యేలు మెత్తబడ్డారు. తాము పార్టీకి విధేయుల మేనని ప్రకటించారు. తమ నాయకుడికి సముచిత స్థానం కల్పించకపోతే పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని కొందరు ప్రకటించారు. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు పార్టీకి తీవ్ర ఇబ్బందులు కలిగించాయని నేతలు చెప్పారు. రాజకీయాల్లో ఉన్నంత కాలం తాను జగన్ వెంటే ఉంటానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని కొందరు నేతలు తెలిపారు. అయితే నోటిఫికేసన్ వెలువడే నాటికి అబ్యర్థుల మార్పు ఉంటుందని కొందరు చెబుతున్నారు. అయితే వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మాత్రం అబ్యర్థుల మార్పు ఉండదని అంటున్నారు. నాలుగు అయిదు నెలల పాటు అభ్యర్థుల ఎంపికపై వైసీపీ కసరత్తు చేసింది. ఇప్పుడు అభ్యర్థుల మార్పు ఎందుకు



ఉంటుందని ప్రశ్నించారు. అభ్యర్థుల మార్పు గందరగోళం అంతా టీడీపీ కూటమిలోనే ఉందన్న ఆయన.. వాళ్లను కవర్ చేసుకోవడానికి సోషల్ మీడియాలో వైసీపీపై టీడీపీ కూటమి తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు.. నలుగురు వ్యక్తులు వచ్చి చేరారని వైసీపీలో అభ్యర్థుల మార్పు ఉండదని స్పష్టం చేశారు . అయితే ఇలా మార్పు ఉంటుందని తెలిస్తే ఆశావహులు తమ రాజకీయాలు ప్రారంభిస్తారన్న ఉద్దేశంతో సజ్జల అలా అన్నారని.. పూర్తి స్థాయిలో చేతులెత్తేసిన అభ్యర్థుల్ని మార్చకపోతే.. చేజేతులా వదిలేసినట్లవుతుందన్న అభిప్రాయం ఉంది.

ఎన్నికల్లో రాజకీయ పార్టీల అభ్యర్థులకు.. బీఫామ్స్ ఇచ్చే వరకూ గ్యారంటీ ఉండదు. వారి కన్నా మెరుగైన అభ్యర్థి.. ఖచ్చితంగా గెలుస్తారనుకున్న అభ్యర్థి దొరికితే .. బీఫామ్ వారికే ఇవ్వడానికి రాజకీయ పార్టీలు వెనుకాడవు. ఎందుకంటే గెలుపు గుర్రాలే వారికి ముఖ్యం. అందుకే ఎన్డీఏ కూటమితో పాటు వైసీపీలోనూ కొన్ని స్థానాల్లో అయినా అభ్యర్థుల మార్పు ఖాయమని అనుకోవచ్చు. వారు ఎంత మంది అనేది మరో వారంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# బెంగళూరు రామేశ్వరం కేఫ్ కేసులో పురోగతి

## పేలుడు నిందితులు ఇద్దరూ అరెస్ట్

## టోపీ ఆధారంగా పట్టుకున్న ఎన్‌ఐఏ

**బెంగళూరు, అక్షిత ప్రతినిధి :**

రామేశ్వరం కెఫే బాంబు పేలుడు కేసు దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. ఇద్దరు ప్రధాన నిందితులను తాజాగా జాతీయ దర్యాప్తు సంస్థ అదుపులోకి తీసుకుంది. బాంబర్ ముస్సావిర్ హుస్సేన్ షాజిబ్, సూత్రధారి అబ్దుల్ మతీన్ తాహాను అరెస్టు చేసింది. పేలుడు జరిగిన నాటి నుంచి పరారీలో ఉన్నవారు అస్సాం, పశ్చిమ్ బెంగాల్‌లో తలదాచుకున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. నిందితులిద్దరినీ ఓ క్యాప్ పట్టించింది. దానిని కొనడానికి వెళ్లినప్పుడు సీసీటీవీలో రికార్డయిన దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించారు. వీరు తరచూ సిమ్ కార్డులు మార్చుతూ అండర్‌గ్రౌండ్‌కు వెళ్లేదుకు యత్నించినప్పటికీ.. ఎన్‌ఐఏ రాడార్ నుంచి వారు తప్పించుకోలేకపోయారు. పేలుడుకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న నిందితుడు మల్నాడు ప్రాంత వాసి అని ఇప్పటికే దర్యాప్తు సంస్థ గుర్తించింది. గతంలో శివనసముద్రం, గుండ్లుపేట, తమిళనాడులోని కృష్ణగిరి అటవీ విభాగంలో కొందరు యువకులకు ఆయుధాల వినియోగంపై శిక్షణ ఇచ్చాడని పేర్కొంది. మార్చిలో బెంగళూరులోని బ్రూక్‌ఫీల్డ్‌లో ఉన్న కెఫేలో బాంబు పేలిన ఘటనలో 9 మంది గాయపడ్డారు. ఈ కేసును కర్ణాటక హోంశాఖ ఎన్‌ఐఏకు అప్పగించింది. నిందితుడు ఆర్‌డీఎక్స్ ఉపయోగించాడని నిపుణులు గుర్తించారు. అతడు ఏ మార్గంలో కెఫేలోకి వచ్చాడు? బాంబు అమర్చిన తర్వాత ఎలా వెళ్లాడు? అనే అంశంపై సీసీటీవీ దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇప్పటికే ఈ కేసులో పలువురు అనుమానితులను విచారించారు. బాంబర్ కెఫేలో అనుమానాస్పదంగా తిరుగుతూ రవ్వ ఇడ్లీ తిని తన చేతిలోని పేలుడు పదార్థాలున్న సంచిని అక్కడపెట్టి హడావుడిగా వెళ్లినట్లు సీసీ కెమెరా చిత్రాల ద్వారా గుర్తించారు. ఈ క్రమంలో ఐదు కిలోమీటర్ల పరిధిలోని వందల కొద్దీ సీసీ కెమెరాల దృశ్యాలను విశ్లేషించారు. టోపీ ధరించిన వ్యక్తి నోటికి మాస్కు కట్టుకుని నల్లబూట్లు, అదే రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు గుర్తించారు. దీంతో టోపీ ఆధారంగా పోలీసులు వేట మొదలుపెట్టడంతో.. వారు కొనుగోలు చేస్తున్నప్పటి దృశ్యాలు దర్యాప్తు బృందం చేతికి చిక్కాయి. దీంతో నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు.

# షర్మిల కడప పర్యటనలో ఉద్రిక్తత

## అడ్డుకునే ప్రయత్నం చేసిన వైకాపా

## పోలీసులు రావడంతో సద్దుమణిగిన వ్యవహారం

## దమ్ముంటే తనతో చర్చకు రావాలన్న షర్మిల



**కడప,**


ఎన్నికల ప్రచారంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల దూసుకెళ్తున్నారు. కడప లోక్ సభ స్థానం నుంచి బరిలోకి దిగడంతో ఆ నియోజకవర్గంపై ఎక్కువగా దృష్టిసారించారు. కడప లోక్ సభ నియోజకవర్గంలో పర్యటిస్తూ జనంలోకి వెళుతున్నారు. అధికార వైసీపీ నేతలకు షర్మిల పర్యటన మింగుడు పడడం లేదు. షర్మిల శుక్రవారం నాడు లింగాల మండలానికి రాగానే అడ్డుకునే ప్రయత్నం చేశారు. షర్మిల పర్యటనను అడ్డుకోవాలని చూశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని చెదరగొట్టారు. అల్లరి చేసే వాళ్లు పులివెందుల రండి. పూల అంగళ్ళ వద్ద పంచాయితీ పెడదాం. వివేకాను ఎవరు హత్య చేశారో తేల్చుకుందాం అని షర్మిల సవాల్ చేశారు. వైసీపీ శ్రేణుల తీరును షర్మిల తప్పుపట్టారు. 'అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది. కడప లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగిన అవినాష్ రెడ్డికి ఓటమి భయం ఉంది. తన పర్యటనకు అడ్డుపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాలను తీసివేస్తున్నారు. ఒకప్పుడు జగన్‌కి చెల్లెను కాను బిడ్డను.. సీఎం అయిన తర్వాత ఆ బంధం తెగింది. బాబాయిని చంపిన వాళ్ళను పక్కన పెట్టుకున్నారు. మళ్ళీ టిక్కెట్ ఇచ్చారు అని' షర్మిల మండిపడ్డారు. అవినాష్ రెడ్డి అంటే ఇదివరకు కోపం లేదు. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డిని సీబీఐ హంతకుడని తేల్చింది. ఆధారాలు బయట పెట్టింది. హత్యకు పెద్ద ఎత్తున లావాదేవీలు నడిచాయి. అవినాష్ రెడ్డిని జగన్ కాపాడుతున్నారు. హంతకులకు జగన్ అండగా నిలబడ్డారు. అందుకే కడప ఎంపీగా బరిలోకి దిగా. న్యాయం, ధర్మం ఒక వైపు, అన్యాయం, హంతకులు మరో వైపు ఉన్నారని షర్మిల స్పష్టం చేశారు.

# ఛాతీనొప్పితో ఆస్పత్రిలో చేరిన నటుడు సాయజీ షిండే

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

ప్రముఖ నటుడు సాయాజీ షిండే ఆస్పత్రిలో చేరారు. గురువారం ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను మహారాష్ట్రలోని సతారాలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. పలు పరీక్షల అనంతరం గుండెలో కొన్ని బ్లాక్స్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. దీంతో యాంజియోప్లాస్టీ చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, త్వరలోనే డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు తెలిపారు. సాయాజీ షిండే గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నారు. రొటీన్ చెకప్‌లో భాగంగా మమ్మల్ని సంప్రదించారు. ఈసీజీలో స్వల్ప మార్పులు గుర్తించాం. దీంతో యాంజియోగ్రఫీ చేయించమని సూచించాం. గుండెలో కుడివైపు 99 శాతం బ్లాక్స్ గుర్తించాం. తీవ్రత దృష్ట్యా వెంటనే యాంజియోఎ÷–లాస్టీ చేశాం. ప్రస్తుతానికి ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. త్వరలోనే డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపిస్తాం అని తాజాగా వైద్యులు తెలిపారు. మహారాష్ట్రకు చెందిన సాయాజీ షిండే నటుడిగా తెలుగువారికి సుపరిచితులు. జేడీ చక్రవర్తి నటించిన 'సూరి'తో తెలుగు తెరకు పరిచయమై.. 'ఠాగూర్'తో తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యారు. టాలీవుడ్‌లో తెరకెక్కిన చాలా చిత్రాల్లో ప్రతి నాయకుడు, సహాయనటుడి పాత్రలు పోషించారు. 'గుడుంబా శంకర్', 'సూపర్', 'అతడు', 'రాఖీ', 'పోకిరి', 'దుబాయ్ శీను', 'నేనింతే', 'కింగ్', 'అదుర్స్' వంటి చిత్రాలు ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టాయి.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



## ఇక నుంచి డాక్టర్ రామ్‌చరణ్

పురస్కారాలు ప్రతిభకు కొలమానాలు. అర్హత ఉన్న వారిని వరించినప్పుడు పురస్కారాలు కూడా గౌరవంగా ఫీలవుతాయి. చెన్నైకు చెందిన వేల్స్ విశ్వవిద్యాలయం నటుడు రామ్‌చరణ్‌కు గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఇది ఆ డాక్టరేట్‌కి లభించిన గౌరవంగా మెగా అభిమానులు భావిస్తున్నారు. నిజానికి కూడా రామ్‌చరణ్ ఈ డాక్టరేట్‌కి కచ్చితంగా అర్హుడు. తక్కువ సినిమాలతోనే ఖండాంతర ఖ్యాతిని ఆర్జించారు రామ్‌చరణ్. 'ఆర్ఆర్ఆర్'తో పాన్ వరల్డ్ హీరోగా అవతరించారు. త్వరలో 'గేమ్‌ఛేంజర్'గా ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటివరకూ రామ్‌చరణ్ హీరోగా చేసిన సినిమాలు కేవలం పద్నాలుగు. వాటిల్లో మూడు ఇండస్ట్రీ హిట్లు. ఇది సాధారణమైన రికార్డు కాదు. సోషియోఫాంటసీ 'మగధీర' సినిమాలో కాన్‌టెంపరరీ పాత్రతో పాటు జానపద వీరుడిగా మెప్పించారు రామ్‌చరణ్.





## మీరు ఇస్తూ ఉండండి.. నేను చేస్తూ ఉంటా!

సమంత గొప్ప నటి. అందులో సందేహం లేదు. మనసుపెట్టి చేసిన ప్రతి సినిమాలో అద్భుతమైన నటన కనబరిచింది సామ్. ఇటీవల దర్శకుడు సుకుమార్ కూడా సమంతను ప్రశంసలతో ముంచెత్తారు. అంతేకాదు, జీవితకాల అవకాశాన్ని కూడా ఆమెకు ఆఫర్ చేశాడు. వివరాల్లోకెళ్తే.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సుకుమార్ మాట్లాడుతూ ' 'రంగస్థలం'లో రామలక్ష్మి పాత్రకు ముందు సమంతను అనుకోలేదు. హీరోహీరోయిన్లు ఇద్దరు సూపర్ స్టార్లయితే హ్యాండిల్ చేయలేనేమోనని భయపడ్డాను. అందుకే కొత్తమ్మాయితో చేయిద్దామనుకున్నా. కానీ కొన్ని కారణాల వల్ల సమంతను తీసుకోవాల్సి వచ్చింది. అయితే, లొకేషన్లో ఆమె నటన చూసి ఆశ్చర్యపోయాను.



## వార్-2 లో అడుగు పెట్టిన తారక్

నందమూరి తారకరామారావు అని పేరు పెట్టుకున్నందుకు తాత పేరు నిలబెట్టే పనిలో నిరంతరం శ్రమిస్తున్నారు తారక్. 'ఆర్ఆర్ఆర్'తో పాన్ వరల్డ్ హీరోగా అవతరించిన ఆయన, తాజాగా బాలీవుడ్ ఇండస్ట్రీలో అధికారికంగా కాలుమోపారు.

## అవకాశాలను సృష్టించుకోవాలి

వైవిధ్యమైన కథాంశాలతో సినిమాలు చేస్తూ హిందీ చిత్రసీమలో ప్రత్యేకతను చాటుకుంటున్నది కృతిసనన్. ఇటీవల విడుదలైన 'ది క్రూ' చిత్రంతో ఈ భామ మంచి విజయాన్ని దక్కించుకుంది. ఆమె నటిస్తూ నిర్మాణ బాధ్యతలు చేపట్టిన 'దో పత్తి' చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ సందర్భంగా నిర్మాతగా తన అనుభవాలను పంచుకుంది కృతిసనన్. సినీ రంగంలోకి అడుగుపెట్టినప్పుడే ఏదో ఒక రోజు నిర్మాతగా మారాలని నిర్ణయించుకున్నానని చెప్పింది భామ.



మత్తెక్కించే అందాలతో మెస్మరైజ్ చేస్తున్న శివాత్మిక రాజశేఖర్

# చంపితే సింహాన్నే చంపుతా

### పిల్లులను, కుక్కలను చంపను

### రజత్ శర్మ అదాలత్‌లో రేవంత్ వ్యాఖ్యలు



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

తాను పిల్లులను, కుక్కలను చంపనని, చంపితే సింహాన్నే చంపుతానని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇండియా టివిలో నిర్వహించే ఫేమస్ టాక్ షో 'ఆప్ కీ అదాలత్' కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం ఢిల్లీకి వెళ్లిన ఆయన ఈ కార్యక్రమంలో పలు విషయాలను పంచుకున్నారు. దీనికి సంబంధించిన ప్రోమోను సిఎం రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. కెసిఆర్ సర్కారు మిమ్మల్ని జైలులో వేసినందుకు రివేంజ్ తీసుకుంటున్నారా అని 'ఆప్ కీ అదాలత్' కార్యక్రమంలో యాంకర్ రజత్ శర్మ అడిగిన ప్రశ్నకు సిఎం రేవంత్ బదులిస్తూ రివేంజ్ ఇంకా స్టార్టే కాలేదని సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ నేతలు తరచూ అంటున్నారు సింహం లోపల ఉంది, బయటకు వస్తుంది అప్పుడు చూడండి అంటున్నారుగా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించగా, రమ్మనండి పిస్టోల్‌తో రెడీగా ఉన్నాం, ఒక్క తూటాతో అయిపోతుందని సిఎం రేవంత్ ఘాటుగా రిప్లై ఇచ్చారు.

# ఫీరద్ కోట బరిలో ఇందిర హంతకుడి తనయుడు

### ఎంపిగా పోటీ చేస్తున్న బియాంత్ సింగ్ కొడుకు

**చండీఘడ్,అక్షిత ప్రతినిధి :**

పంజాబ్‌లోని ఫరీద్‌కోట్ లోక్‌సభ స్థానం నుంచి సరబ్‌జిత్ సింగ్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగారు. అతడు మాజీ ప్రధాని ఇందిరాగాంధీని హత్య చేసిన బియాంత్ సింగ్ కుమారుడు. అయితే ఈ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా నటుడు కరంజిత్ అన్మోల్, బీజేపీ నుంచి గాయకుడు హన్స్ రాజ్ బరిలో నిలిచారు. గత ఎన్నికల్లో ఈ లోక్ సభ స్థానం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొంది. ఇక 2004 లోక్‌సభ ఎన్నికల్లో సరబ్ జిత్ సింగ్ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2007లో పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో బహదౌర్ స్థానం నుంచి బరిలో దిగి ఓడిపోయారు. అలాగే 2014లో ఫతేగడ్ సాహేబ్ నుంచి పోటీ చేసి ఓటమి పాలైయ్యారు. అయితే అతడి తల్లి బిమల్ కౌర్ 1989లో రోపర్ లోక్‌సభ స్థానం నుంచి ఘన విజయం సాధించారు. 1984, అక్టోబర్ 31న నాటి ప్రధాని ఇందిరాగాంధీని న్యూఢిల్లీలోని ఆమె నివాసంలోనే.. అంగరక్షలు బియాంత్ సింగ్, సత్వంత్ సింగ్ అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఆ బియాంత్ సింగ్ కుమారుడే ఈ సరబ్‌జిత్ సింగ్. పంజాబ్‌లోని 13 లోక్‌సభ స్థానాలకు జూన్ 1వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి.

# 17న శ్రీరామనవమి శోభాయాత్ర

### అధికారులతో సమీక్షించిన సిపి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అందరూ కలిసి పనిచేస్తే ఈ నెల 17వ తేదీన శ్రీరామనవమి శోభాయాత్ర విజయవంతం అవుతుందని హైదరాబాద్ నగర సీపీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. యాత్ర నిర్వహణపై పోలీసులు, వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గత ఏడాది జరిగిన పొరపాట్లను ఈసారి పునరావృతం కానివ్వొద్దని సూచించారు. వేడుకల సమయంలో నగరంలో మత సామరస్యం వెల్లివిరిస్తుందని చెప్పారు.సమయం తక్కువగా ఉందని.. అధికారులు సెలవు రోజుల్లో కూడా పని చేయాలని సీపీ విజ్ఞప్తి చేశారు. తాగు నీరు, డ్రైనేజీ సమస్యలు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లపై చెత్త ఉండకుండా చూడాలన్నారు. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, బోనాలు, గణెళిశ్ ఉత్సవాలు, విజయదశమి పండగల నిర్వహణలో హైదరాబాద్‌ను ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. వీలైనంత త్వరగా శోభాయాత్ర ప్రారంభించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకూడదని, ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయకూడదని హెచ్చరించారు.

# ఇప్పటి వరకు రూ.13,33,19,960 నగదును సీజ్

### జిల్లా ఎన్నికల అధికారి రోనాల్ రోస్ వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తనిఖీలో భాగంగా గత నెల 16 నుంచి జిల్లాలో ఇప్పటి వరకు రూ.13,33,19,960 నగదును సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్ రోస్ తెలిపారు. వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాల తనిఖీల్లో నగదుతో పాటు రూ.1,87,98,039ల విలువగల ఇతర వస్తువులు,19,902.7 లీటర్ల అక్రమ మద్యాన్ని సైతం పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా రూ. 2,89,76,740, పోలీస్,ఐటి శాఖ ద్వారా రూ.10,27,63,530,ఎస్ ఎస్ టి బృందాల ద్వారా రూ.15,79,690- నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఇప్పటీ వరకు 153 మందిపై కేసులు నమోదు చేయడంతో పాటు 148 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువుల పై మొత్తం 312 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించడంతోపాటు 205 మంది పై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసినట్లు, లైసెన్సు గల 2541 ఆయుధాలను డిపాజిట్ చేసినట్టు రోనాల్ రోస్ తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లు పక్కాగా సాగాలి

### ధరలు తగ్గించి, తరుగు పేరుతో మోసం చేస్తే చర్యలు

### రైతులను మోసం చేస్తే కఠినంగా వ్యవహరిస్తాం

### మంచినీటి సరఫరాలో నియంత్రణ పాటించాలి

### ఎక్కడికక్కడ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి

### సాగర్ డెడ్ స్టోరేజ్ నుంచి నీటిని పంపింగ్ చేయండి

### సింగూరు జలాలను కూడా వినియోగించుకోవాలి

### ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రైతులు అమ్ముకునే ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో పాఉట, వారిని మోసం చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులను మోసం చేసే మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు, నీటి సరఫరాపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. అధికారులకు పలు కీలక అంశాలపై సూచనలు చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే వారిపై కఠినంగా ఉండాలని ఆదేశించారు. కృత్రిమ నీటి కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా గేటెడ్ కమ్యూనిటీలకు ఎక్కువ నీరు.. బస్తీలకు తక్కువ నీరు విడుదల చేసే సిబ్బందిపై నిఘా పెట్టాలని సూచించారు. సింగూరు నుంచి నీటి సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలులో తరుగు తీస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంఎస్పీ కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయవద్దని ఆదేశించారు. ధాన్యం పక్కదారి పట్టించే మిల్లర్లపై నిఘా పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలన్నారు. కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని ఆదేశించారు. సీఎంతో పాటు పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉన్నతాధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు తమ పరిధిలోని మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరిం చాలని సూచించారు. కొన్నిచోట్ల తేమ ఎక్కువగా ఉందని చెప్పి వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని సీఎం అన్నారు. అందుకే ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చే ముందు ఆరబెట్టాలని రైతులకు విజ్ఞప్తి



చేశారు. కళ్లాల నుంచి ధాన్యాన్ని నేరుగా మార్కెట్లకు తరలిస్తే తేమ శాతం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ధాన్యం ఆరబెట్టేందుకు మార్కెట్ యార్డుల్లోనే తగిన ఏర్పాట్లు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనం వంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల పక్రియను ఏ రోజుకారోజు రాష్ట్ర స్థాయి నుంచి పర్యవేక్షించాలని ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులు పలు జిల్లాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులు తాగునీటి ఇబ్బందులున్న చోటికి స్వయంగా వెళ్లి పరిశీలించాలి. సమస్యను పరిష్కరించే చర్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. హైదరాబాద్ లో తాగునీటి సరఫరాకు ఢోకా లేకుండా చర్యలు తీసుకోవాలి. డిమాండ్ మరింత పెరిగినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి. అవసరమైతే నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని హైదరాబాద్ కు తెచ్చుకోవాలి. కృష్ణా బేసిన్ లో నీటి లభ్యత లేనందున ఎగువన నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని తెచ్చుకునేలా కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలన్నారు. ఉద్దేశ పూర్వకంగా తాగునీటి సరఫరాకు ఆటంకం కల్పించిన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగిస్తామన్నారు. తాగునీటి సరఫరాకు ఉమ్మడి జిల్లాలకు నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులు ధాన్యం కొనుగోళ్లను కూడా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. వడగండ్ల వానలు వచ్చినా ఇబ్బంది లేకుండా అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల టైమ్ కావటంతో కొన్ని చోట్ల రాజకీయ లబ్ది కోసం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తప్పుడు ఫిర్యాదులు, ఉద్దేశపూర్వక కథనాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. అటువంటి వాటిపై వెంటనే ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. ఎండల దృష్ట్యా రాబోయే రెండు నెలలు మరింత కీలకమని సీఎం అప్రమత్తం చేశారు. గతేడాదితో పోలిస్తే ఎక్కువ నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ ప్రజల అవసరాలకు సరిపోవటం లేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అప్పటి కంటే భూగర్భ జల మట్టం పడి పోవటంతో ప్రజలు కేవలం నల్లా నీటిపైనే ఆధారపడటంతో ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. ఫిర్యాదుపై వెంటనే స్పందించి తాగునీటి సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని సూచించారు.

# జగన్‌కు ఓటు వేయడమంటే మంచిని కొనసాగించడమే

### ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి చేసి చూపా

### లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమం అందించా

### 130 సార్లు బటన్ నొక్కి.. నేరుగా పేదల ఖాతాల్లో డబ్బు జమ చేశా

### ఈ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మీ జగన్ అధికారంలోకి రావాలి

### ఇవి చంద్రబాబు మోసాలకు, ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధం



**అక్షిత ప్రతినిధి, గుంటూరు :**

అబద్దాల బుర్రకథలతో ఆ ముగ్గురూ వస్తున్నారు..తస్మాత్ జాగ్రత్త

గుంటూరు జిల్లా ఏటుకూరు బైపాస్ సభ వద్ద సీఎం జగన్

గుంటూరు, గతంలో ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఏకంగా 2,70,000 కోట్ల రూపాయలు నేరుగా ప్రజల అకౌంట్లలో వేశామని తెలిపారు. లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమం అందించామని పేర్కొన్నారు. 130 సార్లు బటన్ నొక్కి.. నేరుగా పేదల ఖాతాల్లో డబ్బు జమ చేశామన్నారు. ప్రజలు రెండుసార్లు బటన్ నొక్కి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఈ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మీ జగన్ మళ్లీ అధికారంలోకి రావాలని అన్నారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 13వ రోజు గుంటూరు జిల్లాలో సాగుతోంది. ఏటుకూరు బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగా సీఎం వైఎస్ జగన్ ప్రసంగించారు. గుంటూరులో మరో ప్రపంచం కనిపిస్తుందన్నారు. ఈ మహజన సముద్రం చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని తెలిపారు. మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావిస్తూ.. 99 శాతం హామీలు



అమలు చేశామని చెప్పారు. 58 నెలలుగా చేస్తున్న అభివృద్ధిని కొనసాగించేలా ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు. ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. వచ్చే ఎన్నికలు చంద్రబాబు మోసాలకు, ప్రజలకు జరుగుతున్న కురుక్షేత్ర యుద్ధం అని పేర్కొన్నారు. జరుగుతున్న మంచిని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమేనా అంటూ సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. చంద్రబాబు, దత్తపుత్రుడు, వదినమ్మ.. అందరూ అబద్దాలు బుర్రకథలుగా చెబుతున్నారు. ఇదే కూటమి.. 2014లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు. రంగు రంగుల మేనిఫెస్టో ఇంటింటికి పంచి.. హామీలు తుంగలో తొక్కింది కూటమియేనని దుయ్యబట్టారు. చంద్రబాబుకు ఓటేస్తే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయని హెచ్చరించారు. అలాగే చంద్రబాబుకు ఓటేస్తే సంక్షేమం ఆగిపోవాలని మీరు నిర్ణయం తీసుకున్నట్లేని కూడా హెచ్చరించారు. అదే ముగ్గురు మళ్లీ వస్తున్నారు.. ప్రజలారా జాగ్రత్త అంటూ ప్రసంగం కొనసాగించారు. సింగపూర్‌ను మించి అభివృద్ధి చేస్తామని బాబు చెప్పారు.. కానీ జరిగిందా? అన్నారు. ప్రతి గ్రామానికి ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ అన్నారు.. కానీ ఏర్పాటు చేశారా?అన్నారు. ఇంటింటికీ ఉద్యోగం, నిరుద్యోగ భృతి అన్నారు..కానీ చేశారా? అని అడిగారు. ప్రతీ జిల్లాలో హైటెక్ సిటీ కడతానన్నారు.. కానీ కట్టారా?రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా? అని నిలదీశారు. పొదుపు సంఘాల రుణాలురద్దు చేస్తానన్నాడు.. చేశాడా? ఆడబిడ్డ పుడితే రూ. 25 వేలు డిపాజిట్ చేస్తానన్నాడు.. చేశాడా? అర్హులకు మూడు సెంట్ల స్థలం ఇస్తానన్నాడు. ఇచ్చాడా? 10 వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ అన్నాడు.. చేశాడా? మళ్లీ అదే ముగ్గురు..కొత్త హామీలతో వస్తున్నారు జాగ్రత్త అని జగన్ అన్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటున్నారు నమ్మొద్దు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. మీరు నా స్టార్ క్యాంపెయినర్లు మీరే. ఇంటింటికి వెళ్లి బాబు మోసాలను వివరించండి. పథకాలన్నీ కొనసాగాలంటే జగనన్న రావాలని చెప్పండి. వాలంటీర్లు మళ్లీ మీ ఇంటికి రావాలంటే జగనన్న రావాలి. జగన్‌కు ఓటు వేయడమంటే మంచిని కొనసాగించడమేనని పిలుపునిచ్చారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

శనివారం, 13 ఏప్రిల్ 2024 పేజీలు : 8

## రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయండి




వార్త 8లో

# రైతులకు ప్రభుత్వ మద్దతు ధర ఇవ్వాలి...



### వ్యవసాయ మార్కెట్లో దళారీల వ్యవస్థ నడుస్తుంది... జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

రైతులకు ప్రభుత్వం కల్పించిన ధర ఇవ్వకుండా వ్యవసాయ మార్కెట్లో దళారీ వ్యవస్థ రాజ్యమేలుతుందన్నారు తాలూకాయే పేరుతో 1750 1850 ధర ఇస్తామని లేదంటే మీ ధాన్యం మీరు మీ ధాన్యం మీ ఇష్టం అనడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధర కట్టించేంతవరకు ఏ రైతు కూడా ధాన్య నీయొద్దని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి. వ్యవసాయ అధికారులపై దళారులపై మండిపడ్డారు.జనగామ వ్యవసాయ మార్కెట్ లో రైతులు పండించిన వరి ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వకుండా తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న దళారుల నుండి రైతులను కాపాడి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం క్వింటల్ కి 500 రూపాయల బోనస్ ఇవ్వాలని, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని రైతుల పక్షాన డిమాండ్ చేశారు.



## రాచమల్ల ప్రకాశ్ గౌడ్ ఆద్వర్యంలో రంజాన్ విందు

వార్త 8లో



## ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న చేవెళ్ళ ఎంపి అభ్యర్థి.జి.రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు


వార్త 8లో



## కార్మిక వీరుడు... సోమాచారి

### విద్యుత్ కార్మిక సంఘం 1104 యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోమాచారి మృతి

వార్త 2లో




వార్త 2లో

## గొప్ప ప్రజ్ఞాశీలి దాసి సుదర్శన్

## డిజైన్ కన్సల్టెన్సీ ప్రతినిధులతో మంత్రి తుమ్మల భేటీ

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం మెడికల్ కాలేజి నిర్మాణం కాంట్రాక్టర్ బిల్డింగ్ డిజైన్ కన్సల్టెన్సీ ప్రతినిధులతో తుమ్మల భేటీ నిర్వహించారు.డిజైన్ బాగుంది కానీ తరగతి గదులు హాస్టల్ బిల్డింగ్స్ ప్రొఫెసర్స్ క్వార్టర్స్ మరియు స్టాఫ్ క్వార్టర్స్ క్రీడా మైదానం నిర్మాణం కేటాయించిన స్థల ప్రాంగణంలో ఏ బిల్డింగ్ ఎక్కడ నిర్మిస్తే బాగుంటుందనే విషయం కాలేజ్ సూపరిండెంట్ మరియు అధ్యాపక బృందంతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని వీలైనంత తొందరగా పనులు ప్రారంభించాలని కోరారు.అంతే కాకుండా జిల్లా మైనింగ్ అధికారులతో మాట్లాడి మెడికల్ కళాశాలకు ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని గతంలో ఎవరైతే మట్టి కోసం గుంటలో తవ్వారో వాళ్ళతోనే గుంటలు పూడ్పించి చదును చేసి ఇవ్వాలని ఆదేశించారు.





## బిజెపి నల్గొండ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా గడ్డం వెంకట్ రెడ్డి

వార్త 8లో

# కార్మిక వీరుడు...సోమాచారి

## విద్యుత్ కార్మిక సంఘం 1104 యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోమాచారి మృతి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ విద్యుత్ శాఖ టౌన్ వన్ సెక్షన్లో ఈదులగూడెం లైన్ మెన్, విద్యుత్ కార్మిక సంఘం (1104) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కాతోజు సోమాచారి (55)గుండెపోటుతో గురువారం అర్ధరాత్రి మరణించారు. ఈ సందర్భంగా విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర, నల్గొండ జిల్లా నాయకులు మారం శ్రీనివాస్ మాట్లాడుతూ మధ్యరాత్రి గుండెపోటు రాగానే మిర్యాలగూడ హాస్పిటల్ కు తీసుకొని వెళ్తున్న సమయంలో మార్గమధ్యలో అప్పటికే తుది శ్వాస విడిచారు. సోమాచారి వృత్తి నిర్వహిస్తూ, కార్మికుల పక్షాన ఎనలేని సేవలు చేశారని, కార్మిక నాయకుడిగా ఎన్నో స్ట్రగుల్స్ ఎదుర్కొన్నారు అయినా ధైర్యంగా పోరాటం చేస్తూ వారి యూనియన్ కార్మికులకు న్యాయం చేశారు. సోమాచారి నేత్రాలను మిర్యాలగూడ డైమండ్ నేత్రనిది వారికి దానం చేశారు. నిపుణులైన వైద్యులు వారి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సేకరించి ఐ బ్యాంకుకు నెత్రాలను తరలించారు. నేత్రాలను గుర్తింపుగా నిలుస్తాయని విద్యుత్ శాఖలో మంచి మిత్రుని కోల్పోయామన్నారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డి, విద్యుత్ ఉద్యోగులు, మిర్యాలగూడ టౌన్, సబ్ డివిజన్ ఎడిఈలు కోడిరెక్క రవికుమార్, రవీందర్రెడ్డి, ఎఈలు వెంకట్రెడ్డి, వెంకటేశ్వర్లు, రవీందర్రెడ్డి, బాలు, అమర్ సింగ్, తోట వెంకటేశ్వర్లు, బచ్చు రామచందర్, సీతారాములు, రాచకొండ వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, శ్రీరాములు, శ్రీధర్, సేనారెడ్డి, సతీష్, సురేందర్ రెడ్డి, నాగేశ్వరరావు, సైదాచారి, పార్థివదేహంపై పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబానికి మనో ధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# న్యాయవాదులు న్యాయ శాస్త్రాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

## హైదరాబాద్ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్ధన్

**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి...**

న్యాయవాదులు న్యాయ శాస్త్రాల పట్ల అవగాహన పెంచుకొని ముందుకు సాగాలని హైదరాబాద్ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్ధన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు లో ఉన్న బార్ అసోసియేషన్ సభ్యులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన బార్ అసోసియేషన్ సభ్యులకు సెంట్రల్ గవర్నమెంట్ చేసిన( ఐపిసి. సి ర్ పి సి. ఎవిడెన్స్ యాక్ట్) కు సంబంధించిన న్యాయ శాస్త్ర పుస్తకాలను సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బార్ కౌన్సిల్ ద్వారా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి సంక్షేమం ఇన్సూరెన్స్ 41-%ఝ% సి ర్ పి సి గురించి అడ్వకేట్ ప్రొటెక్షన్ గురించి బార్ కౌన్సిల్లో పోరాటం చేశానని తెలిపారు. అనంతరం తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. తుంగతుర్తిలో కోర్టు ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ఏ ఒక్క బార్ కౌన్సిల్ మెంబర్ సందర్శించిన పాపాన పోలేదని అన్నారు. కానీ దుస్స జనార్దన్ తుంగతుర్తి సందర్శించి న్యాయవాదులకు న్యాయ శాస్త్ర పుస్తకాలను అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయనను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జిల్లా కుమారస్వామి, కోశాధికారి బానోతు ప్రతాప్,సహాయ కార్యదర్శి మల్లెపాక రవికుమార్, కార్యవర్గ సభ్యులు వల్లపు అనిల్ కుమార్, వంగాల నాగరాజు,సీనియర్ న్యాయవాదులు కుంభం రణధీర్, టి హరి తదితరులు పాల్గొన్నారు.



# గొప్ప ప్రజ్ఞాశీలి దాసి సుదర్శన్

## కోల్పోవడం అత్యంత బాధాకరం.. ఎమ్మెల్యే బిఎల్ఆర్







**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

దాసి సుదర్శన్ ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తూ గొప్ప చిత్రకారుడుగా నటుడుగా అత్యంత ప్రజ్ఞాశీలిగా పేరుగావించడం కొంతమందికే సాధ్యమవుతుందని మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మిర్యాలగూడలోని వాసవి భవన్లో సమూహ రైటర్స్ ఫోరం నాయకులు కస్తూరి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన దాసి సుదర్శన్ సంస్మరణ సభలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ ఒకే వ్యక్తి జర్నలిస్టుగా ఉపాధ్యాయుడిగా చిత్రకారుడుగా నటుడుగా రాణించడం దాసి సినిమాకు కాస్ట్యూమ్ డిజైనర్గా జాతీయస్థాయి నంది అవార్డు రావడం మిర్యాలగూడ కు గర్వకారణమని, దాసి సుదర్శన్ సహచరిణి స్వతంత్రకు అన్ని విధాలుగా అండగా ఉంటామని బిఎల్ఆర్ అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దాసి, కొమరం భీమ్ ఫేమ్, నటుడు భూపాల్ మాట్లాడుతూ దాసి సుదర్శన్ కు ఆ రోజుల్లోనే జాతీయ స్థాయి అవార్డు రావడం మనందరికీ గర్వకారణం అన్నారు. జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ మువ్వా రామారావు మాట్లాడుతూ సమాజం కోసం పరితపించే వ్యక్తులు కొద్దిమంది మాత్రమే ఉంటారని అటువంటి వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో విరాటపర్వం దర్శకులు వేణు ఉడుగుల, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు డిటిహెచ్ సోమయ్య, బీసం రామయ్య, జ్వాలా గణేష్, ఉదయ, కిరణ్మయి, బిక్షమయ్య, జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్టు వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాసరెడ్డి, కొండల్ రెడ్డి కార్టూనిస్ట్ శంకర్, నర్సిం, వెంకటేష్ చిత్రకారుడు విజయ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని విజయవంత చేయాలి

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు

### జిల్లా పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్



**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి....**

రానున్న పార్లమెంటు ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేసేలా ఈనెల 14 తారీకు ఆదివారం ఉదయం 10 గంటలకు తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించే భువనగిరి పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కోరారు. ఈ మేరకు శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి పాల్గొని మాట్లాడారు. తిరుమలగిరి లో నిర్వహించే సమావేశానికి భువనగిరి పార్లమెంటు కోఆర్డినేటర్, మునుగోడు శాసనసభ్యులు కోమటి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. చామల గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులతో పాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పనిచేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లాలన్నారు. ఈ విషయంలో ఓటర్లను చైతన్య పరచాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏవిధంగానైతే భారీ మెజార్టీతో నన్ను గెలిపించారో వచ్చే లోక్ సభ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి అంతకంటే ఎక్కువ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ నుండి అంచలంచెలుగా ఎదిగిన ఈ నియోజకవర్గ ముద్దుబిడ్డ శాలిగౌరారం వాసి అయిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని తెలియజేస్తూ, దాని ప్రకారం మనమందరం కలిసికట్టుగా పనిచేసి బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భువనగిరి పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల ఎమ్మెల్యేలను జిల్లా అధ్యక్షులను ఆదేశించినట్లు తెలిపారు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత ఈ నియోజకవర్గంలో మొదట 13 కోట్ల రూపాయలు ఈ జీ ఎస్ పనులు చేయడం జరిగిందన్నారు. ఈ నియోజకవర్గంలో దాదాపు 150 గ్రామపంచాయతీల్లో గాను చిన్న గ్రామ పంచాయతీకి 5లక్షలు, పెద్ద గ్రామ పంచాయతీలకు 10 లక్షల రూపాయలు చొప్పున కేటాయించి సిసి రోడ్ల తో పాటు వివిధ అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కోటా కింద ఎస్ డి ఎఫ్ నిధులలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన నియోజకవర్గానికి 10 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అందులోనుండి మంచినీటి అవసరాల కోసం ఒక కోటి 75 లక్షల రూపాయలు కలెక్టర్ ఆదేశాల ప్రకారం కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహాయ సహకారాలతో రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. 365 జాతీయ రహదారి నుండి తుంగతుర్తి మీదుగా రావులపల్లి వరకు 16 కోట్లతో రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిని ఒప్పించి నిధులు మంజూరు చేయించి భూమి పూజ చేసి పనులు ప్రారంభించుకున్నామని అందుకు ఆస్పత్రి నిర్మాణంలో జరుగుతున్న పనులే నిదర్శనం అన్నారు.ఇన్ని అభివృద్ధి పనులు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధులై పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ అనసూయ, మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ కవిత లక్ష్మీనరసింహారెడ్డి, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు,ఓరుగంటి సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి, సంకినేని గోవర్ధన్ రావు, మాధవరావు,మద్దిరాల మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు యాదవ్, తుంగతుర్తి పట్టణ అధ్యక్షులు రాంబాబు యాదవ్, 9 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పాలకుర్తి రాజయ్య, పెద్ద బోయిన అజయ్, చింతకుంట్ల వెంకన్న, తప్పెట్ల శంకర్, గంగ రాజు యాదవ్, తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గత పదేళ్లుగా దేశాభివృద్ధికే అంకితమయ్యాం

### అవినీతి నిర్మూలనకు ప్రాధాన్యం ఇచ్చాం


### దర్యాప్తు సంస్థల దుర్వినియోగం సత్యదూరం

### రాజకీయనేతల విచారణ కేసులు 3శాతం మాత్రమే

### ప్రదాని మోడీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి....**

లోక్‌సభలో భాజపా వరుసగా రెండుసార్లు మెజార్టీని సాధించి ఏర్పాటు చేసిన తమ ప్రభుత్వం ఈ దేశాభివృద్ధి కోసమే ఉపయోగించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కానీ, అంతకుముందు కాంగ్రెస్ మాత్రం దశాబ్దాల పాటు తమకున్న మెజార్టీతో ఓ కుటుంబాన్ని బలోపేతం చేసిందని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో వరుసగా మూడోసారి ఎన్డీయే ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ప్రతిపక్షాలకు కూడా తెలుసని ఎద్దేవా చేశారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందన్న విపక్షాల ఆరోపణలకు గట్టిగా బదులిచ్చారు. అవినీతిపరులపై కఠిన చర్యలు చేపట్టేందుకు మా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోంది. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ మా చర్యలు కొనసాగుతున్నాయి. కేవలం రాజకీయ నాయకులనే దర్యాప్తు సంస్థలు లక్ష్యంగా చేసుకుంటున్నాయని కొందరు కావాలనే తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారు. ఈడీదర్యాప్తు చేస్తున్న అవినీతి కేసుల్లో కేవలం 3శాతం వాటికే రాజకీయాలతో సంబంధముంది. మిగతా 97శాతం అవినీతి అధికారులు, నేరగాళ్లకు సంబంధించినవే అని మోదీ వెల్లడించారు. 2014లో తాము అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అవినీతి నిర్మూలనకే అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు ప్రధాని తెలిపారు. గ్రూప్ సి, గ్రూప్ డి ఉద్యోగాల్లో ఇంటర్వ్యూలను రద్దు చేయడం, లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనాలు అందేలా నేషనల్ సింగిల్ విండో సిస్టమ్‌ను



తీసుకురావడం దానిలో భాగమేనని గుర్తుచేశారు. ఈ చర్యలతో గత పదేళ్లలో దాదాపు 10 కోట్ల మంది నకిలీ లబ్ధిదారుల పేర్లను తొలగించినట్లు పేర్కొన్నారు. దీంతో రూ. 22. 75లక్షల కోట్లను తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడినట్లు తెలిపారు. 2014 ముందు ఈడీ అటాచ్ చేసుకున్న ఆస్తులు విలువ రూ. 25వేల కోట్లుగా ఉండగా.. గత పదేళ్లలో ఆ మొత్తం రూ.లక్ష కోట్లకు పెరిగిందని మోదీ వెల్లడించారు. 'పోలింగ్ ప్రారంభం కాకముందు నుంచే చాలా మంది ఈవీఎంలపై నిందలు వేశారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని విపక్షాలకూ తెలుసు. అందుకే చాలా మంది ప్రతిపక్ష నేతలు ప్రచారానికి దూరంగా ఉంటున్నారని మోదీ విమర్శలు గుప్పించారు.

# కాంగ్రెస్ పార్టీలో బారి చేరికలు

**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి...**

రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై వివిధ రాజకీయ పార్టీల నుండి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరుతున్నారని వీరి చేరికలు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాంది అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో శాలిగౌరారం మండల కేంద్రం చెందిన సుమారు 150 మంది నాయకులు, తుంగతుర్తి మండల పరిధిలోని కేశవపురం మాజీ సర్పంచ్ మిరియాల అనిత జనార్ధన్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ అనతి కాలంలోనే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి లోక్సభ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించి దేశంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ అనసూయ, మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ కవిత లక్ష్మీనరసింహారెడ్డి, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు, ఓరుగంటి సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి, సంకినేని గోవర్ధన్ రావు, మాధవరావు,మద్దిరాల మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు యాదవ్, తుంగతుర్తి పట్టణ అధ్యక్షులు రాంబాబు యాదవ్, 9 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పాలకుర్తి రాజయ్య, తూర్పు గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్, చింతకుంట్ల వెంకన్న, తప్పెట్ల శంకర్, గంగ రాజు యాదవ్, తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోదాడలో నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం



## కండ్ల ముందే నీళ్లు పోతున్న పట్టించుకోని రండలు కాంగ్రెస్ వాళ్లు

## చంద్రబాబు వైయస్సార్ హయాంలో నోరు మూసుకున్నది మీరే

## ఆరోగ్యం బాగలేకున్నా రైతుల కోసం తిరుగుతున్న పోరాట యోధుడు కేసీఆర్

## కేసులు పెడితే ఏమవుతుంది

## ఇద్దరినీ మడత పెట్టి కొట్టిన ఘనత కేసిఆర్ ది

## మంది లాగులు ఊడగొట్టి ఏం

## చూస్తావ్ రేవంత్ రెడ్డి

## కాంగ్రెస్ హయాంలో ప్రజల కష్టాలు మరింత పెరిగాయి

## కోదాడ బిఆర్ఎస్ సమావేశంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి కామెంట్స్

కోదాడ అక్షిత ప్రతినిధి






నల్గొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి,





సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ ఉన్నత విద్యా మండలి సభ్యులు ఒంటెద్దు నరసింహారెడ్డి, తదితర నాయకులు పాల్గొని ఈ సందర్భంగా మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లలో మా ప్రభుత్వం లో ఏనాడైనా కేసులు పెట్టమని చెప్పామా.ఎవరి కోసం ఏ స్కీమ్ పెడదాం అని ఆలోచించాం.కానీ వీళ్ళు పొద్దున్న లేస్తే... దొంగ మాటలే. అని అన్నారు రేవంత్ లాగానే ఉత్తమ్ కూడా ప్రగల్భాలు పలుకుతున్నాడు.60 ఎండ్ల దుర్మార్గం పాలన చేస్తే ఫ్లోరోసిస్ అవతరించింది. ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని. కేసీఆర్ వచ్చాక ఫ్లోరైడ్ ను పారదోలారు అని అన్నారుఆనాడు నల్లగొండ లో 3 నుంచి 4 లక్షల దాన్యమే పండగా.. నేడు 40 లక్షల ధాన్యం పండించి దేశానికి నల్లగొండ ధాన్యగారం అయిందని అన్నారు ఓటు వేయించుకుని అబద్దపు పాలన చేస్తున్నారు. అనిఎద్దేవా చేశారు ఇస్తానన్న ఆరు గ్యారంటీ లు... ఎటూ పోయాయి.రైతుబంధు 15 వేలు ఎటూ పోయే.అన్ని పంటలకు ఇస్తాన్నన రూ.500/- బోనస్ ఎటూ పోయే ఎద్దేమో చేశారుకాంగ్రెస్ హామీలు అడిగితే కెసిఆర్ నూ బొంద పెట్టాలి అంటున్నారు..రుణమాఫీ అడిగితే. బెదిరిస్తు న్నారు .మాట ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలన్నారు. కెసిఆర్ ఎప్పుడైనా చేయగలిగిందే చెప్పాడు. చెప్పిందే అమలు చేసి చూపించారు. అన్నారుకాంగ్రెస్ ప్రభుత్వంలో అక్రమ కేసులు పెడుతున్నారు. పోలీసులను అడ్డం పెట్టుకునే పాలన చేసే మీరూ . అక్రమ కేసులు పెట్టే మీరు రండలు అని అన్నారు కెసిఆర్ హయాంలో ఇవి లేవు. ప్రజలకు అవసరం అయినా పథకాలు ఇచ్చే ప్రయత్నం జరిగింది.బి ఆర్ఎస్ కార్యకర్తలనూ వేదిస్తే ఊరుకోము అన్నారు కాంగ్రెస్ పార్టీ మోసపు మాటలనూ ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారుఉత్తమ్ కుమార్ రెడ్డికి నీళ్ల ముచ్చట అడిగితె అర్థం కావట్లేదుఅనడం ఆశ్చర్యకరమన్నారు కాంగ్రెస్ హయాంలో ప్రజల కష్టాలు మరింత పెరిగాయి అన్నారువీటినే ప్రజల్లోకి విసతృతంగా తీసుకెళ్లాలి అని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# జనగామ ప్రజలు చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి...

## మునుగోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి....

జనగామఅక్షిత ప్రతినిధి

జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలేజ్ గ్రౌండ్ లో భువనగిరి పార్లమెంట్ జనగామ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా మునుగోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిలు, పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణను అప్పులకుప్పగా చేసి పెట్టిందని రాజరిక పాలనకు చమలగీతం పాడి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అది ప్రజల తీర్పుని గౌరవించకుండా కాంగ్రెస్ ఏం చేసిందని విమర్శించడం సిగ్గుచేటని, కెసిఆర్ కుటుంబ పాలనకు తెలంగాణ ప్రజలు చర్మ గీతం పాడినారు. జనగామలో పల్ల రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లతో గెలిచాడని పల్ల కెసిఆర్ కు శంషాగిరి చేస్తాడే తప్ప జనగామ ప్రజలకు ఏమీ చేయడన్నారు. జనగామ జిల్లాలో ఈ మధ్యలోనే కోమటిరెడ్డి సుశీలమ్మ పేరా వృద్ధాశ్రయం ఏర్పాటు చేశామని నా సొంత ఖర్చులతో జనగామ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేస్తానన్నారు. జనగామ అభివృద్ధి కావాలంటే చామల కిరణ్ కుమార్ రెడ్డిని నా ముఖము చూసి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి కొమ్మూరు ప్రతాప్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఇద్దరు నేను కలిసి జనగామ అభివృద్ధికి తోడ్పడుతారన్నారు. తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ సోనియమ్మ అని అన్నారు. బిజెపిని కూడా నమ్మేస్థితిలో ప్రజలు లేరని అన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ కోసం పని చేసి భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరేవేయాలని భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చామల్ల కిరణ్ కుమార్ రెడ్డిని, బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ మండలంలోని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తా, ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని కార్యకర్తలు అధైర్య పడకుండా భువనగిరి ఎంపీ సీటు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి. ఉన్న 40 రోజుల సమయాన్ని మీ కోసమే వేచిఇస్తానని ప్రతి గ్రామానికి వస్తానని అన్నారు. పని చేసే కార్యకర్తలను కడుపులో పెట్టుకుని చూసుకుంటానాని అన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ సి ఐ నాయకులు మహిళ నాయకురాలు ఇంటింటికి గడపగడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను తెలియపరుస్తూ హస్తము గుర్తుకు ఓటెయ్యండి



నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసి చూపిస్తాం అని వారికి భరోసా ఇచ్చారు. కార్యకర్తలు కంకణ బదులుగా కాంగ్రెస్ సైనికుల్లాగా కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించి చామల కిరణ్ కుమార్ రెడ్డిని పార్లమెంటుకు పంపి, సీఎం రేవంత్ రెడ్డికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్, మద్దూరు జెడ్పిటిసి గిరికొండల్ రెడ్డి, జనగామ జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు గనుక శివరాజు యాదవ్, మేడ శ్రీనివాస్ జక్కుల వేణుమాధవ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, ఎంపీటీసీలు, మండల ఇన్చార్జిలు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వీరాభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పరాయి పాలనలో ఘన చరిత్ర కలిగి,స్వపాలనలో శూన్యమైతున్న చరిత్ర చిహ్నాలు










**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్లో ఉన్న నక్షత్ర శాల గత 30 ఏళ్ల క్రితం ఎంతో ప్రాచుర్యం పొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు రాష్ట్రంలో వివిధ విద్య వైజ్ఞానిక ప్రదర్శనలకు విచ్చేస్తున్న విద్యార్థులకు కిలా వరంగల్ కోట వెయ్యి స్తంభాల గుడి రామప్ప దేవాలయం కోటగల్లు అలాగే నగరంలో ఉన్నటువంటి నక్షత్రశాల విద్యార్థులకు సౌర కుటుంబం గురించి వైజ్ఞానిక విషయాల గురించి ఎన్నో మెలుకువలు నేర్పించేందుకు ఉమ్మడి జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులకు సైన్స్ కేంద్రంగా పనిచేసినటువంటి వరంగల్ నక్షత్రశాల ఇప్పుడు బోసిపోయింది అనేకమంది కృషి వల్ల ఏర్పడినటువంటి నక్షత్రశాల ఇప్పుడు దేనికి పనికి రాకుండా తెలంగాణ ఏర్పడినాక పూర్తిగా విధ్వంసానికి గురైతున్నదని విద్యార్థులు స్థానిక ప్రజలు ఒక గొప్ప చారిత్రక కేంద్రాన్ని మనం కోల్పోతున్నట్లుగా భావిస్తున్నారు. విశ్వంలో ఏర్పడుతున్నటువంటి మార్పులు ఎప్పటికప్పుడు విద్యార్థి లోకానికి సమాజానికి తెలియజేసేందుకు వరంగల్ నక్షత్రశాల ఎంతగానో ఉపయోగపడేవి కేంద్ర కారాగారాన్ని కూలగొట్టి కార్పొరేట్ దవాఖాన నిర్మించినటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అలాగే రాష్ట్ర సెక్రటేరియట్ సైతం కూలగొట్టించి కొత్త సెక్రటేరియట్ కట్టించిన టువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి చారిత్రక కట్టడాల పట్ల దృష్టి సారించకపోవడం పట్ల ప్రజల విస్మయం వ్యక్తం చేస్తున్నారు.అలాగే గొప్ప చారిత్రక గుర్తింపు కలిగినటువంటి ఆర్కియాలాజికల్ శాఖకు సంబ ంధించిన మ్యూజియం కాకతీయుల చరిత్ర టిప్పు సుల్తాన్, చోళ ,చలిక్య, శాతవాహన, వేములవాడ,రాజుల వేల ఏండ్ల చరిత్ర అనేకమైనటువంటి రాజుల రాజ్యాల చరిత్ర యొక్క చిహ్నాలు గుర్తులు చూపిస్తూ ప్రజలకు విద్యార్థులకు గత చరిత్రను చూపించేటువంటి వరంగల్ మ్యూజియం కూడా బోసిపోయింది.నగరం ప్రజలకు ఎంతో ఆహ్లాదాన్ని ఇచ్చి ఒక 20 సంవత్సరాల క్రితం నుంచి ఎంతో ఉత్సాహపరితంగా నగర ప్రజలకు సేద తీర్చిన కాకతీయ మ్యూజికల్ గార్డెన్ ఇప్పుడు బోసిపో యింది దానిని పట్టించుకునే నాథుడే లేదు కోట్ల రూపాయలు వెచ్చించి కొత్త కొత్త కట్టడాలు నిర్మించిన తెలంగాణ సర్కార్ పురాతన కట్టడాలు చారిత్రక ప్రదేశాలను విస్మరించడం పట్ల ప్రజలు ఆవేదనకు గురవుతున్నారు కొత్తగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పురాతన ఖండాల పట్ల దృష్టి సారించి రాబోవు రోజుల్లో భావితరాలకు చారిత్రక కట్టడాల యొక్క చరిత్ర ఇతిహాసాలు తెలియజేసేందుకు వాటిని పదులపర్చుకోవాల్సిన అవసరము బాధ్యత ఎంతైనా ఉందని నగర ప్రజలు ప్రభుత్వాలను వేడుకుంటున్నారు లేకపోతే కొద్ది కాలంలోనే ఇవన్నీ భూములు ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లి వాటి ఆనవాళ్లు లేకుండా పోయే పరిస్థితి ఏర్పడుతుందని నగర ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

# త్రాగునీటిని పొదుపుగా వాడాలి.

## మిషన్ భగీరథ పైప్ లైన్ రిపేర్.

## ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు అన్ని చర్యలు.

## సోమవారం ఉదయం నుండి యధావిధిగా త్రాగునీటి సరఫరా.

## జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**



అవంతిపురం నుండి ఇమాంపేట ప్లాంట్ కు వచ్చే మిషన్ భగీరథ రా వాటర్ పంపింగ్ మెయిన్ %మీా 1200 ఎఎ% పైపులైన్ గరిడేపల్లి వద్ద లీకేజీ కారణంగా 95 ఇమాంపేట నీటి శుద్ధి కేంద్రం ను తేదీ. 13.04.2024 సాయంత్రం నుండి షట్ డౌన్ తీసుకోవడం ( మరమ్మత్తులు చేయడం కొరకు ) జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్లాంట్ పరిధిలోని సూ ర్యాపేట, కోదాడ మున్సిపాలిటీలు అలాగే సంబంధిత మండలాలైన చిలుకూరు లోని (19) గ్రామాలు, కోదాడ(24), అనంతగిరి(24), మునగాల(32), నడిగూడెం(17), పెన్ పహాడ్(52) అలాగే సూర్యాపేట పరిధిలోని 15 గ్రామీణ ఆవాసాలు లాల్య తండా, ఇమాంపేట, రూప్లా తండా, కేటీ అన్నారం, జంగలవారి గూడెం కాసరాబాదు, వెదురువానిగూడెం, జాటోత్ తండా, కేసారం, రాముల తండా, మిట్ట గూడెం, ముత్యాలమ్మ గూడెం, టి కే పహాడ్, బిల్య తండా, రతన్ బోజ్యా తండా , 4 విలీన ఆవాసాలు దాసాయి గూడెం, దున్నవారిగూడెం, కుప్పిరెడ్డిగూడెం, కుసుమ వారి గూడెం లకు మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. తదుపరి తేదీ 15.04.2024 సోమవారం ఉదయం పునరుద్ధరించబడుతుందని ఆయా మున్సిపాలిటీలు, గ్రామాల ప్రజలు సహకరించాలని ఇప్పటికే ప్రత్యామ్నా య ఏర్పాట్లకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని కోదాడ మున్సిపాలిటీలో 35 వార్డులకు గాను 12 వార్డులకు నీటి ఇబ్బంది ఉంటుందని అలాగే సూర్యాపేట మున్సిపాలిటీలో 48 వార్డులకు గాను 38 వార్డులలో నీటి ఇబ్బంది ఉంటుందని వాటర్ ట్యాంక్ ల ద్వారా నీటిని సరఫరా జరుగుతుందని నీటి ఇబ్బందులు ఉంటే కోదాడ టెక్నీకల్ అధికారి రాజారెడ్డి నెం. 8374454641 అలాగే సూర్యాపేట ఏ.ఈ వరుణ్ కుమార్ 6300202057 నెంబర్లను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

# నిర్మాణము లో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయాన్ని సందర్శించిన బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి..**

సంగారెడ్డి జిల్లా బీరంగూడ రాఘవేంద్ర కాలనీలో యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో పాండురంగారావు యాదవ్ విద్యావంతుల వేదిక అధ్యక్షులు సంగారెడ్డి జిల్లా నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయం ప్రక్కన వేణుగోపాల స్వామి విగ్రహా ప్రతిష్ఠ జరిగింది.సంగారెడ్డి యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆలయాన్ని బేరి రామచంద్ర యాదవ్ ,కుమార్ యాదవ్ శుక్రవారం మధ్యాహ్నం సందర్శించి టెంపుల్ కమిటీ వారిని అభినందించారు.దేవాలయాన్ని పూర్తి స్థాయిలో నిర్మించ మని కోరారు. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ యావత్ ప్రపంచానికి భగవద్గీతను అందించి జీవిత సారాన్ని నేర్పిన గొప్ప భగవానుడు మన శ్రీకృష్ణుడు. ఆ భగవానునికి ఆలయ నిర్మాణం చేయడం మన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. శ్రీకృష్ణ భగవానుడు సకల జనులకు ఒక గొప్ప గురువు, వైద్యుడు, సంగీత విద్వాంసుడు, ధర్మ పరిరక్షకుడు, న్యాయపక్షపాతి కువలయ రాజు అని అన్నారు. అలాంటి ఆదర్శ భగవానునికి ఆలయం నిర్మిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు అధ్యక్షునికి అభినందనలు తెలియజేశారు. యాదవులంతా ఐక్యమత్యంగా కలిసిమెలిసి ఈ నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తద్వారా శ్రీకృష్ణ భగవానుని కరుణ కృపాకటాక్షాలు అందరి మీద ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ బందరు పండు రంగారావు యాదవ్,శివ కుమార్ యాదవ్ బీసీ సంఘం ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్,గోపి యాదవ్,నాగరాజు యాదవ్,వెంకటేష్ యాదవ్,చంద్రశేఖరరెడ్డి,ఓబులరెడ్డి ,వెంకటేష్ కాపు తదితరులు పాల్గొన్నారు. పాండురంగారావు యాదవ్ విద్యావంతుల వేదిక అధ్యక్షులు సంగారెడ్డి జిల్లా ఆలయ నిర్మాణానికి విరాళాలు ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు విరాళాలు అందించి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు 9989706548 ఈ నంబర్ కి ఫోన్ పే గూగుల్ పే ద్వారా కూడా విరాళాలు అందించొచ్చు : ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కూడా సందర్శించి డాక్టర్ మనీష్ యాదవ్ చేస్తున్న సామాజిక సేవను భేరి రామచంద్ర యాదవ్ అబినందించారు.



# బారాస కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

## ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి:**

మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో భారాస పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఎల్.బి.నగర్ నియోజకవర్గ డివిజన్ల వారిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో లింగోజిగూడా డివిజన్ పరిధిలోని కొత్తకాపు యాదవరెడ్డి గార్డెన్స్ నందు నిర్వహించారు. దానిలో భాగంగా లింగోజిగూడా, చంపాపేట, హస్తినపురం డివిజన్ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బొగ్గరపు దాయనంద్ మల్కాజిగిరి భారస పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వచ్చింది నీటి మరియు కరెంటు కష్టాలు మొదలయ్యాయి అని తెలిపారు .ఇంట్లో ఉన్న ఇన్వటర్లు, జనరేటర్లు మళ్ళీ బయటకు తీయాల్సిన పరిస్థితి నెలకొంది అని అన్నారు. ప్రస్తుతం జలాశయాలు ఎండిపోవడం జరిగింది. రాబోయే రోజుల్లో నీటి సమస్యలు తలెత్తుతాయి అని ప్రజలు ఆందోళన చెందడం జరుగుతుంది అని తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేయడం జరుగుతుందని అన్నారు .రాబోయే రోజుల్లో ఇట్టి ప్రభుత్వం మీద ప్రజలు తిరుగుబాటు చేస్తారని తెలిపారు. .ప్రస్తుతం మల్కాజిగిరి పార్లమెంటు బరిలో ఉన్న ఇతర పార్టీల నాయకులు బయటివారని తెలిపారు. కావున లోకల్ వ్యక్తి అయిన అందుబాటులో ఉండే వ్యక్తి అయిన రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో భారస పార్టీ బలమైన పార్టీగా ఎదుగుతుంది అని అన్నారు.పార్టీ మారే వారి గురించి మనం పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.అధికారం ఉన్న ,లేకున్నా పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు .రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భారస జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త తామే అభ్యర్థి అని అనుకోని ఇంటి,ఇంటికి ప్రచారం చేయాలని కోరారు .రాబోయే రోజుల్లో. ఇట్టి నియోజకవర్గన్నీ ఇంకా అభివృద్ధి చేద్దాం అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి,ఆయా డివిజన్ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాసరావు, పద్మ శ్రీనివాస్ నాయక్,డివిజన్ల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి,రాజీరెడ్డి. ,సత్యంచారి ,ఉద్యమకారులు,సీనియర్ నాయకులు,పలు డివిజన్ల తాజా మరియు మాజీ అధ్యక్షులు, అధ్యక్షరాళ్లు,పలు విభాగాల కమిటీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు ,పలు విభాగాల తాజా మరియు మాజీ కమిటీ ధర్మకర్తలు, మహిళలు, కార్యకర్తలు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.






# చేవెళ్ల పార్లమెంట్ మహిళా మోర్చ కో కన్వీనర్ గా పద్మ నియామకం.. అభినందనల వెల్లువ



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శుక్ర వారం రోజు మసీద్ బండ కార్యాలయం లో మహిళా మోర్చ చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ గా నియమితులైన సీనియర్ నాయకురాలు మహిళా మోర్చ శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ పద్మ ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్. అనంతరం పద్మ మాట్లాడుతూ అంకిత భావంతో బిజెపి పార్టీకి మరింత ఉత్సాహంతో పని చేసి పార్టీకి వన్నెతెస్తానని ఆదరించి ఆశీర్వదించిన పార్టీ పెద్దలకు ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షుల ఎన్నిక



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహ ఆధ్వర్యంలో నాంపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో బూత్ అధ్యక్షులని ఎన్నుకోవడం జరిగింది. చల్లవాణికుంట బూత్ అధ్యక్షులుగా మెరుగు రాంబాబు దేవత్ పల్లి బూత్ అధ్యక్షులుగా జక్కుల రవి బండ తిమ్మాపురం బూత్ అధ్యక్షులుగా బోడాసు రాంబాబు పగిడిపల్లి బూత్ అధ్యక్షులుగా ముష్టిపల్లి శ్రీను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల గిరిబాబు.సీనియర్ నాయకులు దుదిమెట్ల సత్యం, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, శంకర్, లక్ష్మయ్య, పరమేశ్వర్ పాల్గొన్నారు.

# ప్రజల మనిషి ఎండి జహంగీర్ ను గెలిపించండి....

## సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్....

## జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామంలో సిపిఎం ఇంటింటి ప్రచారం....

**జనగామ/ బచ్చన్నపే గోపాల్ నగర్, అక్షిత ప్రతినిధి:**

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజల మధ్య ఉంటూ ప్రశ్నించే గొంతు గా ఉన్న భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ కోరారు. శుక్రవారం రోజున సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలిపించాలని సిపిఎం ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ హాజరై మాట్లాడుతూ ఎండి జహంగీర్ గత 35 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ త్రాగునీరు సాగునీరు మూసి నదిని ప్రక్షాళన చేయాలని అనేక ఉద్యమాలు పాదయాత్రలు నిర్వహించిన గొప్ప ప్రజానాయకుడు జహంగీర్ అన్నారు. నీతి నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రజా పోరాటాలే తన దినచర్యగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న వ్యక్తి జహంగీర్ అన్నారు. భువనగిరి గడ్డ కమ్యూనిస్టుల అడ్డా అని కమ్యూనిస్టులు నడయాడిన ఈ గడ్డలో వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా నాయకునిగా ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి జహంగీర్ అన్నారు. సిపిఎం పార్టీ పోరాటాల ఫలితంగా పేదలకు భూములు ఇండ్ల స్థలాలు సాధించి పెట్టారన్నారు. నేడు ప్రజలు వాటిని అనుభవిస్తున్నారన్నారు. ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అహర్నిశలు పనిచేస్తున్న జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన రాజకీయాలకతీతంగా ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రామగళ్ల అశోక్ ,మండల నాయకులు పర్వతం నరసింహులు, కంత్రి ఐలయ్య, ఉమా, కవిత, వరలక్ష్మి ,లక్ష్మి ,వసంత, విజయ, తదితరులు పాల్గొన్నారు.





# చెక్ పోస్ట్ వద్ద నగదును పట్టుకున్న పోలీసులు

**చేర్యాల,ఏప్రిల్ 12 అక్షిత ప్రతినిధి:**

లోక్ సభ ఎన్నికల సందర్భంగా సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా సిఐలు, ఎస్ఐలు సిబ్బంది, కేంద్ర బలగాలతో కలిసి విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. తనిఖీలో భాగంగా శుక్రవారం చేర్యాల మండల పరిధిలోని ముత్యాల చెక్ పోస్ట్ వద్ద సిఐ ఎల్. శ్రీను,ఎస్ ఐ దామోదర్ లు పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీలు నిర్వహించగా, ఎలాంటి ఆధారాలు లేకుండా ఉన్న డబ్బు 1,60,000/- రూపాయలను వారు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా డబ్బు, మద్యం అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# జిల్లా నారాయణ సేట్ జ్ఞాపకార్థం బచ్చన్నపేట చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం....

## ఎంపీటీసీలు నల్లగోని పుష్ప... అలవాల రాధా...పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల చందు ప్రారంభించారు...

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**





జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండల కేంద్రంలో జిల్లా నారాయణసెట్ , జిల్లా విజయమ్మ కుమారుడు జిల్లా హరి కిషన్ జిల్లా శ్రీనివాసులు వారి, తండ్రి జిల్లా నారాయణ జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట ఎంపిటిసిలు అల్వాల రాధా ఎల్లయ్య, నల్లగొని పుష్ప బాలకిషన్, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా నారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు హరి కిషన్ గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి ఎండా కాలం ప్రజలకు చల్లటి నీరు అందించాలని సంకల్పంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని, మండలంలోని పలు గ్రామాల నుండి ఆఫీస్ పనులకు జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రయాణికులకు ఎంతో దోహదపడుతుందన్నారు. రోజురోజుకు ఎండలు ముదురుతుండడంతో దాహానికి తట్టుకోలేకపోతున్నారు.ఇంకా వారి పేరు మీద మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారి కుమారుడు హరికిషన్ మాట్లాడుతూ, బచ్చన్నపేట మండలంలో మా నాన్నగారి పేరుమీద చలివేంద్రం ఏర్పాటు చేయడం నాకెంతో సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుంటామని తెలియజేశారు. మండలంలోని చుట్టు పది గ్రామాలు మా నాన్నకు ఆసాములు ఉంటారని మా నాన్న పేరు మీద ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం పలువులు రైతులు మండల ప్రజలు మా నాన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారు. మండల ప్రజలకు ప్రతి సంవత్సరము ఏప్రిల్ మే జూన్ మొదటి వారం వరకు చల్లని మంచినీరు అందించే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రతి ఆదివారము సొంత జరుగుతున్నది. సంతకు వచ్చే ప్రజలకు కూడా ఈ చలివేంద్రం ఎంతో దోహదపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గోలి బుచ్చిరాజు, పెచ్చిటి మోహన్ రెడ్డి, పెద్దటి యాదగిరి, ఎండి యూసుఫ్, కుమ్మరి కేశయ్య, పాలరాజు, పంది పెల్లి ఎల్లారెడ్డి, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, అమృత రెడ్డి, శ్రీను, దాచేపల్లి రాజయ్య, దాచేపల్లి అశోక్ ,ఎద్దు నాగయ్య పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులను సన్మానించి జిల్లా విద్యాశాఖాధికారి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఎసెస్సీ స్పాట్ వాల్యుయేషన్ క్యాంపు ఫాతిమా నగర్ కాజిపేట్ లో తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ హై చే ఈ సంవత్సరంలో పదవీ విరమణ పొందుతున్న ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ దున్నాల చలపతిరావు ని, మూడు మండలాల ఎంఈఓ ఎర్రం రామ్ కిషన్ రాజు గారిని, గణిత శాస్త్రం అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్ పట్టాభి ని మరియు మన మ్యాథమెటిక్స్ టీచర్లను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఎంఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు తౌటం భాస్కర్ ప్రధాన కార్యదర్శి బోయినపల్లి మహేష్ రాష్ట్ర బాధ్యులు కందగట్ల సురేశ్, దేవునూరి ఆనంద్, కంది శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి జిల్లా తెలంగాణ గణిత ఫోరమ్ బాధ్యులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం -2005 సదస్సును విజయవంతం చేయాలి

## కొడారి వెంకటేష్ ,సమన్వయ కమిటీ సభ్యులు

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

సమాచార హక్కు చట్టంపై భువనగిరి లోని రిటైర్ ఎంప్లాయిస్ భవన్ లో శనివారం ఉదయం 11గంటలకు జరిగే అవగాహన సదస్సును విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సమాచార హక్కు చట్టం సమన్వయ కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్ కోరారు. శుక్రవారం ఆయన భువనగిరి లో మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాచార హక్కుచట్టం ప్రాధాన్యత గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాలనలో పారదర్శకత , జవాబుదారీ తనం ఆర్టీఐ తోనే సాధ్యమన్నారు. అవినీతి రహిత సమాజం కోసం సమాచార హక్కు చట్టం ను ఉపయోగించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ అవగాహన సదస్సులో సభాధ్యక్షులుగా సమాచార హక్కు వికాసం సమితి రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ ఖుర్షీద్ పాషా, ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డా. వర్రె వెంకటేశ్వర్లు, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఎం. ఏ.కరీం (హైకోర్టు అడ్వకేట్) , విశిష్ట అతిథులుగా ఆజాద్ హింద్ ఫౌజ్ జాతీయ అధ్యక్షులు ఎం. ఎ. ముజీబ్, ఆత్మీయ అతిథులుగా భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బూరి హరనాథ్ గౌడ్, సమాచార వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డా.యర్రమాద కృష్ణారెడ్డి, మాజీ ప్రజాప్రతి నిధుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకవరం మోహనరావు, దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు భట్టు రామచంద్రయ్య, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, హమీద్ పాషా, పోతుగంటి సంపత్ కుమార్ , చింతకింది వెంకటేశ్వర్లు, బాబు తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఆర్టీఐ ఆక్టివిటీ లు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.



# ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం

## మాట ఇచ్చాం,చేసి చూపిస్తాం.. అభివృద్దే ప్రధాన లక్ష్యం.. వి. జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శుక్రవారం రోజు అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నుండీ కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళ నాయకులు, కార్యకర్తలకు వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు టూరిజాం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్,నాయకులు పట్వారు శశిధర్, నవీన్ రెడ్డి,మాజర్, రూబీన్,శ్రీదేవి,లోకేష్ ఆధ్వర్యంలో శ్యామల,కె.దేవి,లలిత కుమారి, అన్నపూర్ణ ,రోజా రాణి,మాలతి, పూర్ణిమ, రూప, లావణ్య, దివ్య, అన్నపూర్ణ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని,ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు.ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అందుకు కార్యకర్తలు సిఫాయిల్లా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్ జి.హెచ్.ఎం.సి లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,జనరల్ సెక్రటరీ కృష్ణ ముదిరాజ్,నాయకులు మహిపల్ యాదవ్,సునీత ప్రభాకర్ రెడ్డి,మనెపల్లి సాంబ శివరావు,డీసీసీ ఉపాధ్యక్షులు బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ కోమరగొని సురేష్ గౌడ్,కావూరి ప్రసాద్,యాదయ్య గౌడ్,హరి కిషన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్యరాజన్,ఆశీల శివ కుమార్,విజేందర్ రెడ్డి,అమరెందర్ రెడ్డి ,తిరుపతి, దినేష్ రాజ్,పోచయ్య,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు..



# రాచమల్ల ప్రకాశ్ గౌడ్ ఆధ్వర్యంలో రంజాన్ విందు

### పాల్గొన్న బీసీ ఐక్య వేదిక శేరిలింగంపల్లి అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

రంజాన్ పండుగ సందర్భంగా మియాపూర్ సీనియర్ నాయకుడు వజీర్ తన నివాసంలో రంజాన్ పండుగ సందర్భంగా విందు ఏర్పాటు చేసి ప్రజలందరికి రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. బీసీ ఐక్యవేదిక శేరిలింగంపల్లి అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ అడ్వకేట్ మాట్లాడుతు ముస్లింలు నెల రోజులు ఉపవాసం చేస్తూ, పవిత్ర గ్రంథమైన ఖురాన్ ను పఠిస్తూ, జకాత్, ఫితర్ అనే దానధర్మాలు చేస్తూ అత్యంత భక్తి శ్రద్ధలతో కఠిన నియమాలతో నిర్వహించుకునే పవిత్రమైన పండుగ ఈ రంజాన్ అని అన్నారు. ఆ అల్లా మాలిక్ కరుణతో ముస్లిం సోదరులందరూ ఆయురారోగ్యాలతో బతకాలని కోరారు. ఇక భారతదేశంలో హిందువులు ముస్లింలు కలిసిమెలిసి, ముస్లింల పిలుపుమేరకు ఇఫ్తార్ విందులో పాల్గొంటూ రంజాన్ పండుగను అన%శీ% దంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, దీప్తిశ్రీనగర్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు శ్రీనివాస్, రామారావ్, విశ్వాస్, సురేష్, లక్ష్మారెడ్డి లు ముస్లిం లందరికి ఈద్ ముబారక్ తెలిపారు.

# ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న చేవెళ్ళ ఎంపీ అభ్యర్థి.జి.రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో భాగంగా శేరిలింగంపల్లి అబజర్వర్,టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి.పూజిత జగదీశ్వర్ గౌడ్ ,ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సతీమణి శ్రీమతి.సీత రంజిత్ రెడ్డి ,ఎం.బి.సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ ఇంటింటికి ప్రచారాన్ని ప్రారంభిం చారు.శుక్రవారం రోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని శాంతి నగర్ నందు నాయకులు, అధ్యక్షులు, యువకులు , మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని ప్రజలను కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,తెలంగాణ రాష్ట్రం మన సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్దే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు.

# బిజెపి నల్గొండ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా గడ్డం వెంకట్‌రెడ్డి

**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:**



మాడుగుల పల్లి మండలంలోని చెరువుపల్లి గ్రామ పంచాయతీ వాస్తవ్యులు గడ్డం వెంకట్ రెడ్డి బిజెపి నల్గొండ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా నియమితులైనారు బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలంగాణ రాష్ట్రం లో 17 కు 17 పార్లమెంట్ స్థానాలు గెలుచుకుంటామని అన్నారు. నాపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర జిల్లా పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి , బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ ,పార్లమెంట్ కన్వీనర్ బండారు ప ప్రసాద్,కార్యవర్గ సభ్యులు కన్మంత శ్రీదేవి రెడ్డి ,రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వేణు, పాల్గొన్నారు.

# రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయండి..మొక్క శేఖర్ గౌడ్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఈ నెల 16 న హైదరాబాదు గాంధీభవన్ లో జరిగే రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ పిలుపునిచ్చారు.శుక్రవారం నాడు సంజీవరెడ్డి భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యవర్గ సమావేశానికి జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మరియు తెలంగాణ ఇన్చార్జి అఖిలేష్ శుక్ల మరియు జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి హాజరవుతున్నారు.కావునా జిల్లా నుండి జిల్లా కిసాన్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మరియు అన్ని మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కొరకు కిసాన్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలన్నారు.ఈసారి కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని ఈసారి భారతదేశాన్ని మతతత్వం కులతత్వం నుండి కాపాడాలంటే కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని బిజెపి బి ఆర్ ఎస్ రెండు ఒకటేనని ఈ రెండు పార్టీల ను నమ్మవద్దని కోరారు.టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఫసల్ బీమా యోజన పథకం రాష్ట్రంలో అమలు కాలేదని దీనివల్ల పంట నష్టపోయిన రైతుల కు నష్టపరిహారం అందలేదని రైతులకు మేలు జరగాలంటే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధికమెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోటేరునర్సిరెడ్డి కొంటిముక్కల నాగేశ్వరరావు జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చీమలదారి గోపి గౌడ్ రఘునాథపాలెం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేమల రమేష్ తదితురులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నేత గంగాధర్ ఆశయ సాధనకు కృషి

### కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నర్సిరెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు తిరునగరు గంగాధర్ జయంతి సందర్భంగా నివాళులర్పించి మాట్లాడారు. గంగాధర్ కాంగ్రెస్ పార్టీకి అండదండగా ఉండి నమ్మిన కార్యకర్తకు అండగా ఉన్న నాయకుడు తిరునగర్ గంగాధర్ ఆశయ సాధన కోసం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ తీసుకొచ్చి గంగాధర్ కి నిజమైన నివాళి కాబట్టి నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరు కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు మిర్యాలగూడ పట్టణ వర్కింగ్ కౌన్సిలర్ పొదిలి వెంకన్న, కౌన్సిలర్ చల్లా వెంకన్న , బంటు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ఐకెపి వరిద్యాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ సంధ్యారాణి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**



మండలంలోని పెర్కవేడు మరియు రాయపర్తి ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి సందర్శించి కమిటీ సభ్యులు, రైతులు, హమాలీలతో మాట్లాడి వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. నాణ్యమైన దాన్యం తీసుకొచ్చి గవర్నమెంట్ నిర్ణయించిన ధరను పొందాలని ఆమె రైతులకు సూచించారు. తేమ శాతం 17% కంటే తక్కువగా ఉంటే, వెంటనే కాంటాలు పెట్టి, ట్రాన్స్ పోర్ట్ చేసి, ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుకు డబ్బులు వచ్చే విధంగా చూడాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మదనపు కలెక్టర్ సంధ్యారాణి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి , డిఎంఓ సంధ్యారాణి, డి సి ఎస్ ఓ శివప్రసాద్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, డి పి ఎం భవాని, ఏ పి ఎం సుధాకర్, సీసీలు దేవేంద్ర, అనిత, యాదగిరి, వివోఏ లు రమాదేవి, మంగమ్మ, దివ్య, పుష్ప, శ్రీలత, కమిటీ సభ్యులు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.